



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం 31 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




2న మాజీ ఉపరాష్ట్రపతి

# వెంకయ్య రాక!

సీపీ బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరు

నవంబర్ 2న బ్రౌన్ గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమం

ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాటు పూర్తి చేయండి : కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు నవంబర్ 2న కడపకు రానున్నారు. సీపీ బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అధికారిక ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు పాల్గొన్నారు. మిగతా 2పేజీలో

పొంగి పొర్లిన..

# కుందూ వరద



పంట పొలాలు నీట మునక

పరివాహక రైతులు ఆందోళన

రాజుపాళెం, మేజర్‌న్యూస్: తుఫాన్ తాకిడితో కురిసిన వర్షాలకు కుందూ నదిలో వరద ప్రవాహం తగ్గలేదు గురువారం భారీ స్థాయిలో ప్రవహించిన వరద నీటితో నదికి ఇరువైపులా సాగైనా పంట పొలాలు నీట మునిగిపోయాయి పరివాహక రైతులు ఆందోళన చెందుతున్నారు రాజుపాళెం మండలంలోని నది పరివాహక గ్రామాలైన వెల్లాల గోపాయ పల్లె దద్దనాల పగిడాల కూలూరు కొట్టాల టంగుటూరు తొండలదిన్నె వెలవలి గ్రామాల్లోని రైతులకు కుందూ వరద కారణంగా సాగైనాపంట పొలాలకు తీవ్ర నష్టాన్ని కలిగించనుంది వెన్నుదశలో ..మిగతా 2పేజీలో

కల్తీ నూనె తయారీ కేంద్రంపై...

# పోలీసుల మెరుపు దాడులు



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని చెర్లోపల్లి జగనన్న కాలనీలో జన నివాస ప్రదేశంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఒక ఇంటిలో జంతు మాంస వ్యర్థాలను ఉపయోగించి నూనె తయారు చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న చింతకొమ్మదిన్నె పోలీస్ ఇన్స్పెక్టర్ ..మిగతా 2పేజీలో



# స్మార్ట్ స్ట్రీట్

త్వరలో నగరానికి స్మార్ట్ స్ట్రీట్ వెండర్ మార్కెట్లు రానున్నాయి. ఇందుకోసం మున్సిపల్ కార్పొరేషన్, మెప్మా సంయుక్తగా కసరత్తు చేస్తోంది. రూ.4.90 కోట్లతో ఈ షాపులను ఆకర్షణీయంగా తయారుచేసి నగరంలోని వీధి వ్యాపారులకు కేటాయిస్తారు. తద్వారా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండటంతో పాటు ఫుడ్ స్టాల్స్, అలంకరణ వస్తువులు, నిత్యావసరాలు వంటివి ఒకే చోట అందుబాటులో ఉంటాయి. నగరంలోని కలెక్టర్ కార్యాలయ సమీప స్థలంలో ఈ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టు (పీపీఆర్)ను సిద్ధం చేస్తున్నారు. మొదటి విడతలో 40 దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

- రాయలసీమలో కడప ఎంపిక
- రూ.4.90 కోట్లతో ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి
- 100 షాపుల ఏర్పాటుకు ప్రయత్నాలు
- మొదటి విడతలో కలెక్టర్ కార్యాలయ సమీపంలో 40 దుకాణాలు
- రెండవ విడతలో నెహ్రూ పార్కు వద్ద..
- ఈఎన్‌సీకి పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టు పంపిన అధికారులు
- త్వరలోనే పనులు ప్రారంభం..
- స్మార్ట్ స్ట్రీట్స్‌తో కొత్త అందాలు సంతరించుకోనున్న కడప

• కడప కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా మొదటి దశ షాపులు ఏర్పాటు చేయాలని సంకల్పించారు. మొదటి విడతలో 40 దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు..

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా కడపకు స్మార్ట్ స్ట్రీట్‌ను మంజూరు చేసింది. రాష్ట్రంలోని మొత్తం ఎనిమిది నగరాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఒకేచోట 200 మంది వ్యాపారాలు చేసుకునేలా సదుపాయాలు కల్పిస్తోంది. ఈ విధానంతో వీధి వ్యాపారుల జీవనోపాధి మెరుగవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను ఇటీవలే మిగతా 2పేజీలో

# నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

వార్త 8వ పేజీలో

# అమీన్ పీర్ దర్గా ఉత్సవాలు

వైయస్ జగన్‌కు ఆహ్వానం..



# స్మార్ట్ స్ట్రీట్..

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరులో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ప్లగ్అండ్‌ప్లే విధానంలో వాటిని లబ్దిదారులకు కేటాయిస్తున్నారు. వీధి వ్యాపారులకు, పొదుపు గ్రూప్ మహిళలకు దుకాణాలు కేటాయిస్తారు. స్మార్ట్ స్ట్రీట్‌లో ఫుడ్ స్టాల్స్, పండ్లు, కూరగాయలు, నగల దుకాణాలు, అలంకరణ వస్తువులు, నిత్యావసరాలు వరకు అన్నీ అందుబాటులో ఉంటాయి. స్మార్ట్ స్ట్రీట్‌లో సోలార్, ఫ్రీ వై ఫై, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. కంటైనర్‌పైన సోలార్ పలకలు అమర్చి, వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను షాపు అవసరాలకు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు.

**మొదటి దశలో కడపలో 40 షాపులు..**

ఇప్పటికే మొదటి దశలో నెల్లూరులో ప్రారంభించారు. రెండో దశలో విశాఖపట్నం, మంగళగిరి, పిఠాపురం, శ్రీకాకుళం, విజయవాడ, ఒంగోలు, రాయలసీమలో కడప నగరాన్ని ఎంపిక చేశారు. దీనికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్, మెప్మాలు సంయుక్తంగా పనులు చేపట్టాయి. కడప నగరంలో 100 షాపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం రూ.4.90 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది. మౌలిక సదుపాయాల కల్పనకు నగరపాలక సంస్థ, మెప్మాలు రూ.3 కోట్లు, వ్యాపారులకు శిక్షణ, ఇతర సేవలు అందించేందుకు సెర్ప్ రూ.1.90 కోట్లు ఖర్చు చేయనున్నాయి. బ్యాంకుల నుంచి వ్యాపారులకు పెట్టుబడి నిధి రుణాలు అందించనున్నారు. మార్కెట్ల నిర్వహణను నగరపాలక సంస్థకు అప్పగిస్తారు. షాపుల నుంచి అద్దెలు, ప్రకటనల ఆదాయంతో ఆయా మార్కెట్లను నిర్వహిస్తారు. అయితే నగరంలో ఒకే చోట వంద షాపులు ఏర్పాటు చేయటం కంటే మూడు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే కడప కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా ఆర్టీసి బస్టాండ్ రోడ్డులో మొదటి దశ షాపులు ఏర్పాటు చేయాలని సంకల్పించారు. మొదటి విడతలో 40 దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వినియోగదారులు కంటైనర్లపై కూర్చుని ఆహారం తీసుకునేలా తీర్చిదిద్దుతారు. రెండవ దశలో నగరంలోని నెహ్రూ పార్కు సమీపంలో మరో 40 షాపులు ఏర్పాటు చేస్తారు. మిగిలిన 20 షాపుల ఏర్పాటుకు అధికారులు అనువైన స్థల సేకరణ చేపట్టారు.

**ఈఎన్‌సీకి ప్రాజెక్టు రిపోర్టు..**

షాపుల ఏర్పాటుకు సంబంధించి పూర్తి స్థాయి ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం చేయడంలో అధికారులు బిజీగా ఉన్నారు. వెంటనే డీపీఆర్ పంపాలని ఈఎన్‌సీ నుంచి ఆదేశాలు అందాయి. ఈనెల (అక్టోబర్) చివరిలోపు ఈఎన్‌సీ నుంచి అనుమతి తీసుకొని, వెంటనే కడపలో పనులు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే రాష్ట్రంలో భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావంతో కాస్త జాప్యం జరిగింది. నెల్లూరులో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ సక్సెస్ కావడంతో మిగిలిన ప్రాంతాల్లో త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏదిఏమైనప్పటికీ కడపలో స్మార్ట్ స్ట్రీట్ల ఏర్పాటుతో నగర రూపురేఖలు మారిపోవడం ఖాయం.

## 2న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య రాక!

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేరుకొని మాట్లాడుతూ.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని అధికారులను. ఆదేశించారు. జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో సి పి బ్రౌన్ ప్రాంగణం నందు నిర్వహించనున్న గ్రంథాలయ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన నవంబర్ రెండో తేదీన పాల్గొంటారని తెలిపారు. ప్రధానంగా స్వాగత ఏర్పాట్లు, కాన్వాయ్, బస ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అలాగే కాన్వాయ్ లో కచ్చితంగా 108 వాహనం,మెడికల్ సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయన బసచేస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మెడికల్ టీం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. శానిటేషన్ సంబంధిత అంశాలను పర్యవేక్షించాలని కడప మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ ప్రకారం వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. సాధారణ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే అధికారులందరూ జానమద్ది సాహితీ పీఠం వారితో సమన్వయం చేసుకుంటూ, ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో జాన్ ఇర్విన్,కడప కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,డీఎస్పీ వెంకటేశ్వర్లు,జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ,ఇతర శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నూనె తయారీ కేంద్రంపై పోలీసుల మెరుపు దాడులు

(మొదటి పేజీ తరువాయి)

బాల మద్దిలేటి తన సిబ్బందితో కలిసి దాడి చేసి, ఆ నూనెను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో భగత్‌సింగ్ నగర్‌కు చెందిన షేక్ నూరు మహమ్మద్ పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి మాట్లాడుతూ "జంతు వ్యర్థాలతో అనుమతులు లేకుండా నూనె తయారు చేయడం ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం. ఇటువంటి అక్రమ చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము" అని హెచ్చరించారు. అలాగే మండలంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడైనా గమనించిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇటువంటి వాటిని ప్రోత్సహించకూడదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సి. ఐ. బాల మద్దిలేటి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో తూనికల పరీక్షలు



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధురవాణి, డిప్యూటీ తాసిల్దార్ మోహన్ రాజ్ ఆధ్వర్యంలో రేషన్ షాపుల బియ్యం కొలిచే తూనికలను కడప బద్వేల్ డివిజన్ తూనికల ఇన్స్పెక్టర్, ఎం.వి .రమేష్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాటా మీద 20 గ్రాముల నుండి 40 గ్రాముల వరకు తేడా వస్తుందని వాటిని సరిదిద్దే దుకు ప్రతి సంవత్సరం జిల్లా స్థాయి తూనిక అధికారులు వచ్చి, డీలర్లు అందరినీ పిలిపించి వారికి అవగాహన కల్పించి వారి ముందే పరిశీలించి వాటికి స్టాంపింగ్ వేసి వెళ్తామని చెప్పారు. ఇందులో భాగంగా కలసపాడు మండలంలో 17 డీలర్ షాపులు ఉండగా అందులో 15 డీలర్ షాపులు వారు మాత్రమే వచ్చి వారి తూనికలను సరిచేసుకొని వెళ్లారని తెలిపారు. మండలంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లయితే వారి డీలర్ షాపును సీజ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుర వాణి, డిటి మోహన్ రాజ్, డీలర్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణులకు హిమోగ్లోబిన్ రక్తపోటు పరీక్షలు



పెండ్లిమర్రి, వైవియూ, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్–5 ఆధ్వర్యంలో ఎగువ పల్లెలో వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో బాగంగా బయో కెమిస్ట్రీ విద్యార్థులు స్థానిక ప్రజలకు హిమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షల స్క్రీనింగ్ నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ –5 ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ ఎం.అనిత, వైద్యాధికారి డాక్టర్ జెవిఆర్ ప్రసాద్ వైద్య అధికారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. ప్రశాంతి, గ్రామీణులకు ఆరోగ్యపరమైన విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్. రవి, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## అమీన్ పీర్ దర్గా ఉత్సవాలకు వైయస్ జగన్‌కు ఆహ్వానం

కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ : అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవాలకు హాజరుకావాలని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిపుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. నవంబర్ 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని. ఈ ఉత్సవాలకు హజరుకావాలని వైయస్ జగన్‌ను కోరారు. ఈ సందర్భంగా వైయస్ జగన్‌ను కలిసిన కడప మాజీ మేయర్ సురేష్ బాబు, అమీన్ పీర్ దర్గా చీఫ్ ముజావర్ అమీరుద్దీన్, మేనేజర్ మొహమ్మద్ అలీఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగి పొర్లిన.... కుందూ వరద

(మొదటి పేజీ తరువాయి)



ఉన్న వరి జాజి చామంతి మల్లె తోటలు మొక్కజొన్న కంది పత్తి నువ్వుల పంటలు వరద నీటిలో మునిగిపోయాయి మొక్కలపై వరద నీటి వండ్రు అంతా పేరుకుపోయి పంట నష్టం పూర్తిగా ఉంటుందని రైతులు తెలిపారు చేతికి వచ్చిన పంట వరద పాలు అయిందని రైతులుఆవేదన చెందుతున్నారు జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి కుందూనదిలోకి40295 వేల వరద నీటి ప్రవాహం కొనసాగుతోంద ని ఇరిగేషన్ అధికారులు తెలిపారు పుణ్యక్షేత్రమైనవెల్లాల సమీపంలోని కుందూనదిపై నిర్మించిన పాత వంతెనపై ఎనిమిది అడుగుల వరద నీరు ప్రవహిస్తోంది దీన్ని బట్టి చూస్తే నది ప్రవాహం భారీ స్థాయిలోకనిపిస్తుంది నది ప్రవాహం దగ్గరికి ఎవరు వెళ్లకూడదని తాహశీల్దార్ మనోహర్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు నదిపై నిర్మించిన పాత వంతెనల వద్ద ఆయా గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సేవకులు పర్యవేక్షిస్తున్నారు అక్కడ రాకపోకలు జరగకుండా రోడ్డుకు అడ్డంగా కంప వేశారు.నంద్యాల జిల్లాలోని మహనంది వద్ద నుండి ప్రవహించే పాలేరు వాగు అహోబిలం తదితర ప్రాంతాల నుంచి ప్రవహిస్తున్న వక్కిలేరు వరద నీరు కుందూనదిలో కలుస్తోంది.గత కొన్నేళ్లుగా కుందూనదిలో లేని వరద ప్రవాహం మొంథా తుఫాన్ తో వచ్చి పడింది బుధ,గురువారం లో వర్షాలులేనప్పటికీ కుందూ నదివరద తగ్గడం లేదు రాజోలి ఆనకట్ట వద్ద కుందూ నదివరద ప్రవాహాన్ని కెసికెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ గురువిరెడ్డి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు మైదుకూరు కెసి కెనాల్ సబ్ డివిజన్ డి ఈ చిన్న పుల్లయ్య ఏఈలు జమాల్ వల్లి సుబ్బారాయుడు గురు మోహన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి తదితరులు పరిశీలించారు,

## పంటల పరిశీలనలకై తరలివచ్చిన శాస్త్రవేత్తల బృందం

### పలు పంటలపై సలహాలు సూచనలు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి వారికి తగు సలహాలు సూచనలను అందించేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం ముద్దనూరు మండలంలోని రాజుల గురువాయి పల్లె తిమ్మాపురం గ్రామాలకు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఇక్కడ సాగు చేసిన పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలించడం జరిగింది. అనంతరం రైతులకు తగు సలహాలు సూచనలను ఇవ్వడం జరిగింది. శనగ ప్రొద్దుతిరుగుడు కంది పంటల్లో సస్యరక్షణ చర్యలు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు మాధురి, కృష్ణప్రియ, యాస్మిన్‌లు రైతులకు విశదీకరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకి అందించిన సూచనలను, నివారణ చర్యలను కచ్చితంగా పాటించాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె, కె.తిమ్మాపురం గ్రామాల్లో రబీలో సాగుచేసినటువంటి శనగ,ప్రొద్దుతిరుగుడు,కంది,మొక్కజొన్న పంటలను డాట్ సెంటర్ సమన్వయ కర్త,డాక్టర్ యన్.క్రిష్ణ ప్రియ, వ్యవసాయ పరిశోధనా స్థానం ప్లాంట్ పెథాలజీ శాస్త్రవేత్త డాక్టర్ వి.మాధురి, సైన్స్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సి. యాస్మిన్‌లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డితో కలిసి పలు పంటలను పరిశీలించారు.ఈ సంధర్భంగా శాస్త్రవేత్త వి.మాధురి మాట్లాడుతూ రైతులు శనగ పంటలో నీరు నిలబడకుండా చూసుకోవాలని సూచించారు.4 రోజుల వ్యవధి తర్వాత హెక్సా కొనజోల్ అనే మందును 2 యమ్.యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.అలాగే 19.19.19 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి అని సూచించారు.ఈ విధంగా చేయడం వల్ల వేరుకుళ్ళు తెగులు వ్యాప్తి చెందకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం శాస్త్రవేత్త క్రిష్ణ ప్రియ మాట్లాడుతూ కంది పంటను పరిశీలించి మొదటి సారి వేప నూనె 5 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చెయాలి అని సూచించారు. తదుపరి కె తిమ్మాపురం గ్రామంలో రైతు బి.ప్రసాద్ రెడ్డి సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించి కాండపు కుళ్లు వైరస్ తెగులు నివారణకు గాను ఇమిడాక్లోప్రిడ్ మందును 17.8 యస్.యల్ 0.4 యం యల్ వీటితో పాటు 19.19.19 అనే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని శాస్త్రవేత్త వి.మాధురి తెలిపారు. 7నుండి10 రోజుల వ్యవధిలో ఇమమెక్టిన్ బెంజెట్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే లద్దే పురుగును నివారించవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండల ప్రముఖులు చింతా శివ రామిరెడ్డి, రాజుల సురేంద్ర నాథ్ రెడ్డి , బి.ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి,సుదర్శన్ రెడ్డి, ఆర్. గ్రామ రైతు సోదరులు , రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొనడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి వివరించారు.

# ఘనంగా సర్పంచ్ రాచినేని శ్రీను జన్మదిన వేడుకలు

**అనాథ వృద్ధులకు అన్నదానం**
**అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు**
**భారీ కేక్ కటింగ్, వివిధ సేవా కార్యక్రమాలు**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విధేయుడు, వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచి నేని శ్రీనివాసులు జన్మదిన వేడుకలను అభిమానులు, వైఎస్ఆర్సీపి పార్టీ శ్రేణు లు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృధ్ధాశ్రమంలోని అనాధ వృధ్ధులకు పుల్లయ్యతోటకీ చెందిన నాగేష్ అన్న దానంతో పాటు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కుప్పాలపల్లికీ చెందిన దివా కర్ రెడ్డి స్వామి అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేశా రు. అంతేకాకుండా పట్టణంలోనీ ఆయా ప్రాంతాల్లో ఆయన అభిమానులు భారీ కేక్ కటింగ్ చేసి వేడుకలను నిర్వహించారు. తమ అభిమాన నాయకు డు, ఎల్లవేళలా తమకు అండగా నిలిచే సర్పంచ్ రాచినేని శ్రీను నిండూ నూరేళ్లు ఆయు ఆరారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత పదవులతో ఓ వైపు పార్టీ అభివృద్ధి, బలోపేతానికి మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయా లని ఆకాంక్షించారు. మంచి మనసున్న నాయకుడిగా, ప్రజా సేవే పరమా వధిగా భావించే వ్యక్తి అయిన ఆర్.శ్రీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్రనేత రాచినేని వేణుగోపాల్, జిల్లా నేత కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, దేవదుర్గం భూషణం, గోగుల బ్రహ్మ, సునీల్, హరి, శివ, పవన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## జంగిటి ఆధ్వర్యంలో పలువురు బిజెపిలో చేరిక



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** భారత దేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడి పరిపాలన దక్షత, బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి నాయకత్వం మెచ్చి జిల్లా మైనారిటీ నాయకులు షైక్ ఇలి యాస్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జంగిటి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ దేశ అభ్యున్నతికి విశేష కృషి చేస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ అమలు చేస్తున్న పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. దేశాభివృద్ధి ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలోనే సాధ్యమవుతుందని తెలిపారు. బిజెపిలో చేరిన వారిలో బెల్లం మండి వీధికి చెందిన యువకులు షైక్ ఎజస్, ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ జబ్బర్, మీరవల్లి, రాజేష్ , షైక్ ఆదిల్ తదితరులు ఉన్నారు ఉన్నారు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి సమక్షం లో కండువా కప్పుకుని వీరంతా పార్టీలో చేరడం జరిగింది.

## స్మశానంలోకి దారిలేదు ప్రభు మాగోడు ఎవరికి చెప్పుకోవాలి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండల పరిధి లోని చెన్నారెడ్డి పల్లెలో స్వషానం లోకి పోవాలన్న పశువులు మెపుకోవాలన్న పాములు అడివి పందులు వున్నాయి అని గ్రామస్తులు పషుల కాపర్లు తెలియజే స్తున్నారు ఇటీవల కురుస్తు న్న తుపానులు వల్ల చెరువుల్లో నుండి రోడ్ల పైకి ప్రమాదకర మైన జంతువులు పాములు వస్తున్నాయని రోడ్లు పూర్తిగా కంప చెట్లతో మూసుక పోయాయని అలాగే గ్రామంలో కూడ రోడ్లకు ఇరువైపులా పారిశుధ్యం లోపించిందని చెన్నారెడ్డి పల్లె ప్రజలు తెలియ జెస్తున్నారు సంబంధిత అధికారులు చొరవతీ-షకొని ప్రజలకు న్యాయం చేయాలని బాదితులు తెలిపారు.

# ఎస్.కే.ఆర్ అండ్ ఎస్.కే.ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్‌సిసి సెలక్షన్లు

**తిరుపతి 5వ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో**
**75 మంది విద్యార్థినుల ఎంపిక**



**కడప, మేజర్‌న్యూస్ :** కడప పట్టణంలోని ఎస్.కే.ఆర్ అండ్ ఎస్.కే.ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థినుల కోసం ఎన్‌సిసి సెలక్షన్లు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి, ఈ కార్యక్రమాన్ని తిరుపతి 5వ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమాండ్ ఆఫీసర్ కల్నల్ అనూజ్ వార్ద్వా విద్యార్థినులకు మార్చ్‌పాస్ట్ కండక్ట్ చేయించి, ప్రతిభ కనబరిచిన 75 మంది విద్యార్థినులను ఎన్‌సిసి కోసం ఎంపిక చేశారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీంభాషా మాట్లాడుతూ ఎన్‌సిసిలో చేరడం విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేస్తుందని గర్వించదగ్గ అవకాశమని, ఇది ద్వారా వ్యక్తిత్వ వికాసంతో పాటు వివిధ పోటీ పరీక్షల్లో కూడా ప్రయోజనం కలుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి బెటాలి యన్ పిఐ స్టాఫ్ ఎం. రమేష్, జెకె. జా, కళాశాల ఎన్సిసి కేర్ టేకర్ ఆఫీసర్ డాక్టర్ బి.స్వరూప (లెక్చరర్ ఇన్ మ్యాథమెటిక్స్), సిటీఓవి. హిమకు మారి (లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ) అలాగే ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## వికలాంగురాలికి 15వేలు పింఛన్ ఇవ్వాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం మండలం నరసన్న పల్లె గ్రామంలోని వికలాంగురాలైన ధనలక్ష్మి కి 15000 పింఛన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నరసన్నపల్లె లోని ధనలక్ష్మి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బ్రహ్మంగారి మఠం మండలం నరసన్నపల్లె గ్రామంలోని ధనలక్ష్మి వికలాంగురాలు కు పూర్తిగా కాళ్ళు, చేతులు పనిచేయక మంచానికే పరిమితమైందన్నారు. సదరం సర్టిఫికెట్ లో కూడా 100% పర్సంటేజ్ వచ్చినా కూడా అధికారులు 15 వేలు పింఛన్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ధనలక్ష్మి మంచానికే పరిమితమైన కూడా కూటమి ప్రభుత్వం 6వేలు మాత్రమే పింఛన్ ఇవ్వడం దారుణమన్నారు. పింఛన్ పంపిణీలో ఆర్భాటం చేస్తున్న కూటమి ప్రభుత్వం నిజమైన వికాలాంగురాలుకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం, అధికారులు విఫలం చెందారని వారు అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ధనలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధనలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాన గోవింద్ స్వామి, రెబ్బ నరసింహులు పాల్గొన్నారు.

## రావులపల్లె ఎస్సీ కాలనీలో నీటి సమస్య తీర్చిన ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి




**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండల పరిధిలోని రావులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులుగా ముల్లపాకు వాటర్ స్కీమ్ ద్వారా తాగునీటి సరఫరా నిలిచిపో యింది. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ విషయం గ్రామస్తులు ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డికి తెలియజేయగా, ఆయన వెంటనే స్పందిం చారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ట్యాంకర్లను ఏర్పాటు చేసి కాలనీలో తాగునీటిని సరఫరా చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ “ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మార్గదర్శకత్వంలో గ్రామ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# మొంధాతుఫాన్‌తో నెలటూరు, కానగూడూరు గ్రామలలో కుందూకుభారీగా వరద నీరు

**పరిశీలించిన తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మంగళవారం విస్తారంగా కురిసిన మొంధా తుఫాన్ తాకిడికి గురువారం కుందూనదికి భారీగా వరద నీరు వచ్చి చేరింది. జిల్లా సరిహద్దులోనిరాజోలి ఆనకట్ట నుండి కుందూనదిలోకి సాయంత్రం 50291 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు చిన్న పుల్లయ్య, పవన్ కుమార్ రెడ్డి లు తెలిపారు నంద్యాల జిల్లా ఆ పైతట్టు ప్రాంతాలలో కురిసిన వర్షాలకు కుందూలో వరద ప్రవాహం ఎక్కువైంది తుఫాన్ ప్రభావం తగ్గిపోవడంతో వర్షాలు కురవలేదు ఇప్పటికే ఈ వరద నీటితో నది పరివాహకం వెంబడి సాగైనా లోతట్టు పంట పొలాలు నీట మునిగాయి. మండల పరిధిలోని కుందూ నదికి సమీపంలో ఉన్న గ్రామాలు కానగూడూరు, నేలటూరు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి లు ప్రజలను అప్రమత్తం చేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ రాజోలి జలాశయం నుంచి వరదలు ఎక్కువగా వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇదివరకే కురిసిన వర్షాలకు తోడుతుఫాన్ తాకిడికి సాగైనా పంటలకు ఎక్కువగా నష్టం వాటిల్లనుంది, మినుము పంట దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లోతట్టు పొలాలు నీట మునిగాయి భూమిలో నీటి శాతం ఎక్కువగా ఉండడంతో పంటలు పసుపు , మినుము,పంటలు రంగు మారుతున్నాయి అని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మదన్ కుమార్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, వీఆర్వోలు సౌజన్య, శోభారాణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## త్రికరణ శుద్ధితో కోటి సంతకాల సేకరణ

**4వ వార్డ్‌లో వెల్లివిరిసిన ప్రజా స్పందన**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిం చిన వైద్య కళాశాలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పులివెందుల మున్సి పాలిటీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి సమక్షంలో స్థానిక 4 వ వార్డు నందు పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ త్రికరణ శుద్ధితో చైర్మన్ వరప్రసాద్ పులివెందల పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కిషోర్, నూరు సంఘ అధ్యక్షుడు ఓ.రసూల్, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ చిన్నప్పుల ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేస్తే ఏర్పడే సమస్యల పై ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, స్థానిక నాయకులు ఫైర్ రామకృష్ణ, ఈశ్వరయ్య, సుబ్బారాయుడు, చల్లా పెద్ద వెంకటేష్, నవీన్, హరి, అంజి, రామమోహన్,రాజు, యూత్ నాయకులు కిరణ్, ప్రశాంత్, విష్ణు, భరత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

**మార్కులిస్టు పోయినది**

కమలాపురం మండలం కెవి సుబ్బన్న కుమారుడు, కె.శేషయ్య ఇంటి నుంచి తహసీల్దార్ కార్యాలయం దగ్గరకు పదవ తరగతి ఒరిజినల్ మార్క్ లిస్టు తీసుకెళ్తుండగా ఎక్కడో పడిపోవడం జరిగింది, చుట్టుపక్కల కనిపించలేదు, ఆర్ సి నెంబర్ 0954820, ఎవరికైనా దొరికి ఉంటే ఈ క్రింది నెంబరకు ఫోన్ చేసి ఇవ్వగలరు 6309704584.

# పరిపాలన దక్షుడు చంద్రబాబు

### తుఫాన్ బాధితుల పరామర్శకు ముఖం చాటేసిన జగన్ – టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో విపత్తు వచ్చినా, ముందస్తుగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ప్రజలకు నేనున్నానని ధైర్యం చెప్పే పరిపాలన దక్షుడు చంద్రబాబు అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లో ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తుఫాన్ బాధితులను పరామర్శించడానికి తనకు విమానం లేదని, ముఖం చాటేశారని ఆయన విమర్శించారు. తుఫాన్ పై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లుడు పనిగా పెట్టుకున్నారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క పని చేయలేదని, పెండింగ్ ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని, చేసిన అప్పులు చెల్లించే అందుకు ఈ ప్రభుత్వం ఇబ్బందులు పడుతుందన్నారు. అన్ని రిజర్వాయర్లలో నీటిని నిలుపగలిగామని చెప్పారు. ఏపీలో గూగుల్ ఏర్పాటుకు జగన్ 2019 లో సంతకాలు చేశానని చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. జగన్ ఆహ్వానిస్తే మరి గూగుల్ డేటా పెట్టేందుకు ఎందుకు వెనకడుగు వేసిందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్ చొరవతో సాధ్య పడిందని చెప్పారు. ప్రాజెక్టులపై అవగాహన రాహిత్యంతో జగన్ సొంత నియోజకవర్గంలోని రిజర్వాయర్లకు కాలువలు పూర్తి చేయలేదన్నారు. రామకృష్ణ మఠం వద్ద 10 ఎకరాల్లో ఐటీ పార్క్ నిర్మాణానికి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయని, ఉక్కాయ పల్లి వద్ద కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు కానుందని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని చెప్పారు.



## తుఫాను ప్రభావంతో వరి పంటకు నష్టం



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండల వ్యవసాయ శాఖ అధికారి జి కృష్ణ సుమంత్ రెడ్డి మరియు ఏ ఆర్ ఎస్ కె, కె.వి.కె నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ సుబ్రహ్మణ్యం శిల్ప, వి. శిల్పకళా, ఎస్. మానస లు తుఫాను ప్రభావం వల్ల నంది మండలం పరిసర ప్రాంతాలైన కొండూరు తుమ్మలూరు గ్రామాలలో వరి పంటను పరిశీలించి, పంటకు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా పంట యజమానులతో మాట్లాడుతూ, వరి పంటకు తెగుళ్లు రాకుండా ప్రొపెకోణాజోల్ 200 ఎం.ఎల్ ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు నీటిలో పడిపోయిన ధాన్యానికి మొలకలు రాకుండా ఉప్పునీటి ద్రావణం( 50 గ్రాములు కళ్ళు ఉప్పు) లీటర్ నీటికి పిచికారి చేయాలని సూచించారు.. మండలంలో గత వర్షాలకు ఇప్పటివరకు 75 హెక్టార్ల పంట నష్టం ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనాలు వేయడం జరిగింది. దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతు వారీగా వివరాలు సేకరించి ఏ.పీ.ఎ.ఐ.ఎం.ఎస్. యాప్ నందు నమోదు చేస్తున్నారని తెలిపారు.

## శ్రీవారి సేవలు ఎంపీ సీఎం రమేష్- బీటెక్ రవి





**పులివెందుల మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో గురువారం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులతో కలసి పులివెందుల టీడీపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతి పవిత్రమైన కార్తీక మాసంలో కలియుగ దైవానికి దర్శించుకునియి రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖస మృద్ధి కలగాలని శ్రీవారి దివ్య అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని కోరు కుంటున్నామని తెలిపారు.దర్శనానంతరం భక్తులతో కలసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ 2 ఎ ఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలి

### ఆరోగ్య సేవలు అందిస్తున్న వారిని – మానవతాదృష్టితో చూడాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి

**కడప మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ 2 ఎఎన్ఎంలు అనేక సంవత్సరాలుగా వైద్య, ఆరోగ్యశాఖలో అంకితభావంతో సేవలందిస్తున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావడం లేదని సిఐటియు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు, గురువారం కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి, యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వి. నారాయణమ్మ మాట్లాడుతూ కోవిడ్ సమయంలోనూ క్షేత్రస్థాయిలో విశేష సేవలందించిన 2 ఎఎన్ఎంలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు, వర్క్ అడ్జెస్మెంట్ పేరుతో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న 2 ఎఎన్ఎంలను సుదూర ప్రాంతాలకు, నూతన జిల్లాలకు బదిలీ చేయడం వలన దాదాపు మూడు సంవత్సరాలుగా వారు ఆర్థికంగానే కాక మానసికంగానూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు, కుటుంబాలకు దూరంగా ఉన్న ఈ సిబ్బందిని మానవతా దృష్టితో పరిశీలించి వారి స్వస్థలాలకు తిరిగి పంపించాలని కోరారు, అలాగే గతంలో మాదిరిగా యూనిఫాం, యూనిఫాం అలవెన్స్‌లు చెల్లించాలని, సెకండ్ ఎఎన్ఎంలు చేస్తున్న వివిధ పనులకు సంబంధించిన ఇన్సెంటివ్‌లు (గతంలో నెలకు రూ.2000/- చెల్లించేవి) పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు, జిఓ నెం.60 ప్రకారం రూ.27,000/-ల వేతనం చెల్లించి, ఎంటిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం హెచ్ఆర్ పాలసీని అమలు చేయడంతోపాటు, వేతనాల్లో ఎఫ్ఆర్ఎస్ పేరుతో జరుగుతున్న కోతలను నిలిపివేయాలని, క్షేత్రస్థాయి సిబ్బంది అయిన సెకండ్ ఎఎన్ఎంలకు ఎస్ఆర్ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలిపారు, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి, 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్ ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కాంపాషనేట్ అపాయింట్‌మెంట్లను అమలు చేయాలన్నారు, 2014 లోగా పనిచేసిన సెకండ్ ఎఎన్ఎంలను యూరోపియన్ స్కీమ్ ఎఎన్ఎంల తరహాలో రెగ్యులరైజ్ చేయాలని, 2014 తరువాత జాయిన్ అయినవారినీ కూడా శాశ్వతం చేయాలని డిమాండ్ చేశారు, సచివాలయ హెల్త్ సెక్రటరీల ఖాళీలలో సెకండ్ ఎఎన్ఎంలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు, జిఎన్ఎం స్పెషల్ ఇన్టెన్సిఫైడ్ కోర్సు పూర్తి చేసిన ఎఎన్ఎంల సేవలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ వినియోగించుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఎఎన్ఎంలపై యాప్‌ల భారం, ఒత్తిడి తగ్గించాలని నేతలు ప్రభుత్వాన్ని కోరారు..




## కోటి సంతకాల కార్యచరణ- ప్రజాదరణతో వేల కోట్లు సంతకాలు

### ప్రజా ఉద్యమానికి స్వచ్ఛందంగా సంతకాలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని బేతేల్ చేర్చి వీధి, 20 వార్డులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన 20 వ వార్డు కౌన్సిలర్ శ్యామల నర్సారెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, అంబకపల్లి నారాయణస్వామి, వీరారెడ్డి, పెనుగొండ చిన్న ప్రదీప్ రెడ్డి విజయ్ అర్జున్ వీరాంజనేయులు మల్లేష్ మహిళ కార్యకర్తలు సునీత తదితరుల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వార్డు ప్రజలు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. సందర్భంగా వైసిపి ప్రముఖులు వార్డు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యచరణ పెట్టగా వేలకోట్లలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేల కోట్ల సంతకాల ప్రజాదరణ విస్తృత స్థాయిలో వస్తుందని, అదే స్ఫూర్తితో నాలుగో తారీఖు నిర్వహించబోవు ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ కారణంగా కౌలు రైతులు రోడ్డున పడ్డారు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని పిడుగుపల్లె గ్రామంలో సుమారు 10 ఎకరాల భూమిని మదనపల్లెకు చెందిన రైతులు రామాంజనేయ, వెంకటేష్ ఎకరాకు 15 వేల చొప్పున కౌలుకు తీసుకొని 5 ఎకరాలలో టమోటా రెండు ఎకరాలలో పచ్చిమిర్చి సాగు చేస్తున్నారు. పంటలు సాగు చేయడానికి పది లక్షల పైగా ఖర్చు వచ్చినది అయితే చేతికి వచ్చిన టమోటా పచ్చిమిర్చి పంట తుఫాన్ కారణంగా నేలపాలు అయిందని రైతులు వెంకటేష్ రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత గ్రామం వదిలిపెట్టి లక్షల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని భారీ వర్షానికి పూర్తి స్థాయిలో నష్టపోయామని వారు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు విన్నవించుకున్నారు. వర్ష ప్రభావంతో తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యమని వారు అన్నారు.

## బ్రౌన్ జయంతి నిర్వహణ నిర్ణయం అభిలషణీయంలి

**పెండ్లిమర్రి, వై.వి.యు. మేజర్‌న్యూస్ :** తెలుగు సూర్యుడు సి.పి. బ్రౌన్ జయంతి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి ముందుకు రావడం అభిలషణీయమని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం కడప జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎన్.ఈశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సి.పి. బ్రౌన్ తన జీవితాన్ని జీతాన్ని తెలుగు భాషా సేవకు అంకితం చేశాడని, విదేశీయుడైనపటికీ తెలుగు భాషా సాహిత్యాల సేకరణలో, పరిష్కరణ లో, ముద్రణలో తీసుకున్న చొరవ అనితర సాధ్యమని అన్నారు. సిపి బ్రౌన్ చొరవ చూపకుంటే విశ్వకవి వేమన మనకు లభించే వాడు కాదని, పురాణ సాహిత్యంతో పాటు అనేక ప్రబంధాలను ఆయన సేకరించి ముద్రణకు సిద్ధం చేయించాడని, తన జీతంలో నుంచి పరిష్కర్తలకు గౌరవ వేతనాలు చెల్లించిన మహనీయుడని కొనియాడారు. సి పి బ్రౌన్ సేవలను నేటి తరానికి తెలియ చెప్పాల్సిన బాధ్యత తెలుగు వారిపై ఉందన్నారు. నవంబర్ 10న సిపి బ్రౌన్ జయంతిని పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు వివిధ దశల్లో నిర్వహించాలని, ముఖ్యంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి సి పి బ్రౌన్ గొప్పతనాన్ని తెలియచెప్పే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సి పి బ్రౌన్ జయంతి నిర్వహణలో అరసం పాలుపంచుకుంటుందని తెలిపారు..

## మోంథా తుఫాన్,ప్రభావం తో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

కాంగ్రెస్, పిసిసి డెలిగేట్,వేలూరు. జిల్లా మాజీ కార్యదర్శి బాలం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వ్యాప్తంగా మోంథా" తుఫాన్, ప్రభావంతో పంటలను నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందజేయాలని కాంగ్రెస్, పిసిసి డెలిగెట్, వేలూరు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి భాలం. సుబ్బరాయుడు, అన్నారు. అనంతరం వారు పులివెందుల, పట్టణంలోని వేలూరు, స్వగృహంలో సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మోంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టం చవిచూసిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా వ్యవసాయ అధికార యంత్రాంగం ఆయా ప్రాంతాలను పర్యటించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నష్టం పరిహారాన్ని అందించి పంట నష్టాన్ని ప్రత్యక్షంగా,పరిశీలించాలన్నారు.రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వా

## తుఫాను కు వ్యవసాయ పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి సిపిఐ




**కలసపాడు మేజర్‌న్యూస్ :** మొందా తుఫాను వలన దెబ్బతిన్న పంటలకు ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని కలసపాడు సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మొందా తుఫాను గత ఐదు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షం కారణంగా కలసపాడు మండలంలోని అన్ని గ్రామాలలో ఎక్కువగా వరి దెబ్బ తిన్నది..... పిడుగుపల్లె. దగ్గర టమోటా ఒక ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు చేసి. ఎనిమిది ఎకరాలు సాగు చేసు కున్నారు. ఎనిమిది ఎకరాల గాను ఎనిమిది లక్షల రూపాయలు నీటిపా లైపో యిందని.. . ప్రతి గ్రామాల్లో. మొక్కజొన్న వరి. టమోటా. మిర్చి. రామా పురం. తంబళ్లపల్లె. సింగరాయపల్లె. తెల్లపాడు బ్రాహ్మణ పల్లె రాజు పాలెం పుల్లారెడ్డి పల్లె. ముదిరెడ్డిపల్లె లింగారెడ్డి పల్లె. మొక్కజొన్న తడిసి మొల కలు వచ్చాయని.. వారు ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం వెంటనే స్పం దించి. ప్రతి రైతు కూడా న్యాయం చేయాలని. వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## సీఎం సహాయ నిధి చెక్కులు శ్రీనివాసరెడ్డి పంపిణీ



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కడప నియోజకవర్గ లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ, 13,20,517 విలువైన 15 చెక్కులను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి గురువారం ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడి, ఆర్థిక కష్టాల్లో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలిచి, సాయి మందిస్తున్న ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

### విద్యార్థుల ప్రతిభను వెలికితీసే మార్గదర్శక గ్రంథం ఆర్జెడీ శామ్యూల్

**కడప మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు కే.ఎస్. లక్ష్మణరావు రూపొందించిన (ఎన్ ఎం ఎం ఎస్) పరీక్షా స్టడీ మెటీరియల్‌ను ఆర్జెడీ శామ్యూల్, జిల్లా విద్యాధికారి షంషుద్దీన్ సంయుక్తంగా ఆర్జెడీ కార్యాలయంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆర్జెడీ శామ్యూల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడమే ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షా ప్రధాన ఉద్దేశం అని తెలిపారు, ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మరింత మార్గదర్శకంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు, ఇలాంటి విద్యా సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమైనవి అని అన్నారు, డీఈఓ షంషుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు, ఇలాంటి విద్యా ప్రేరణాత్మక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తున్న జన విజ్ఞాన వేదిక మరియు యుటిఎఫ్ నాయకులు అభినందనీయులు తెలిపారు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు రాహుల్ మాట్లాడుతూ, లక్ష్మణరావు



రూపొందించిన ఈ పుస్తకం విద్యార్థుల పరీక్షా సంసిద్ధతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు, ఈ పుస్తకంలోని పార్ట్%-%1 ( మెంటల్ ఆబ్లిటీ టెస్ట్) విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించబడిందని, దీన్ని అధ్యయనం చేసి విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు సమీర్ బాష, ప్రధాన కార్యదర్శి శివరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, జిసిడిఓ దార్ల రుతు ఆరోగ్య మేరీ, కడప నగర ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు..

## సింహాద్రిపురం లో పాఠశాలలను సందర్శించిన డీఈఓడాక్టర్ శంషుద్దీన్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషుద్దీన్ సింహాద్రిపురం మండలంలోని హిమ కుంట్ల ఉన్నత పాఠశాల, సింహాద్రిపురం మోడల్ ప్రైమరీ పాఠశాలను, సింహాద్రిపురం హై స్కూల్ ను గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ పాఠశాలలోని రికార్డులను పరిశీలించి ,మౌలిక వసతుల గురించి సమస్యల గురించి ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది. అలాగే ప్రభుత్వం నిర్వహించబోతున్న సెంట్రల్ కిచెన్ పనులను పరిశీలించడం జరిగింది. పాఠశాలలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఖాదర్ భాషా, శారద , హిమకుంట్ల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, ఉపాధ్యాయులు విశ్వనాథ్ రెడ్డి రామిరెడ్డి, సింహాద్రిపురం హై స్కూల్ హెచ్ఎం సతీష్ ప్రభు, మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి, అశ్వత్ రెడ్డి, రాజేశ్వరి, యాస్మిన్, లక్ష్మి మరియు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధమ చికిత్స కేంద్రాల సమస్యలపై పరిష్కారం చేయాలి

### - జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆర్ఎంపి వైద్యుల ప్రధమ చికిత్స కేంద్రాల ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్, టిడిపి ఇంఛార్జి బిటెక్ రవికి విన్నవించారు. గురువారం సింహాద్రిపురంలోని ఆయన నివాస గృహంలో ఆర్ఎంపి వైద్యులు కలిసి శాలువతో సత్కరించారు. ఆర్ఎంపి వైద్యులకు ప్రభుత్వం ద్వారా శిక్షణ ఇప్పించి, వీరకీ పరిక్షలు నిర్వహించి, అర్హత సాధించిన వారికి సర్టిఫికేట్ అందజేసి బధ్రత కల్పించాలని బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఈ విషయంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధమ చికిత్స కేంద్రం వేంపల్లె మండల అధ్యక్షుడు నాగార్జున, ఉపాధ్యక్షుడు కరిముల్లా, సభ్యులు నరేష్, రమేష్, నందన, రాజారాం, రామకృష్ణ, రామాంజీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రౌన్ జయంతి అధికారక ఉత్వర్వులు హర్షనీయం

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** తెలుగు భాషా సాహిత్యాలు ఈరోజు ఇంత దేదీప్యమానంగా వెలుగుతున్నాయంటే దానికి మూలం సిపి బ్రౌన్ అని, అలాంటి తెలుగు భాషా సముద్ధారకుని జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని బుధవారం ఉత్తర్వులు జారీ చేయడం శుభ పరిణామమని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ సిపి బ్రౌన్ దొరగారు ఆంధ్ర భాషా సేవకే జన్మించాడనిపిస్తుందని, శిథిలమైపోతున్న తాళపత్ర గ్రంథాలను సేకరించి, సంస్కరింపజేసి, కాగితాలపై ఎత్తి రాయించి, పాఠక భేదాలను పరిశీలించి ముద్రించిన తెలుగు వెలుగని అన్నారు. ఈ ఆంగ్ల దొర ఆంధ్ర భాషాభివృద్ధికి చేసిన పని తెలుగు వారెవ్వరూ చేయలేదని చెప్పడంలో అతిశయోక్తి లేదని, బ్రౌన్ సేకరించిన గ్రంథాల నుండే కందుకూరి వీరేశలింగం పంతుల 'ఆంధ్ర కవుల చరిత్ర', చిలుకూరి వీరభద్ర రావు 'ఆంధ్రుల చరిత్ర', ఉద్భవించాయంటే మనకు ఆశ్చర్యం కలుగుతుందన్నారు. కాలం లో కలసిపోయిన వేమన కీర్తిని నిలబెట్టిన ఘనత మొదట బ్రౌన్ కే దక్కుతుందని, 'నేను వేమనను కనుగొంటిని' ఆయన నా కవి అని గుండెపై చేయి పెట్టి చెప్పిన ఘనుడు బ్రౌనేనని, కడపలో ఇల్లు కట్టుకొని, కడప జిల్లాలో పుట్టిన వేమన కీర్తిని బ్రౌన్



విశ్వవ్యాప్తం చేశాడని, వేమన పద్యాలను లాటిన్,ఆంగ్ల భాషల్లోకి అనువాదం చేశారని, నాడు వేమనకు వెలుగునిచ్చిన బ్రౌన్ ను నేడు వేమన విశ్వవిద్యాలయం అక్కున చేర్చుకోవడం చూస్తే బ్రౌన్ కంటే వేమన చాలా ముందరి కాలం వాడైనా వారిద్దరికీ ఏదో విడదీయరాని అనుబంధ ముందనిపిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఉదాత్తమైన ఈ నిర్ణయం సముచితమని,సమంజసమని,భాషా ప్రేమికులందరికీ హర్షనీయమన్నారు.'మధురకవి'డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ బ్రౌన్ మహాశయుడు తెలుగు భాష పై పట్టు సాధించడానికి ఆంధ్ర గీర్వాణ చందస్సు నేర్చుకున్నాడని, చివరకు దానిపై ఒక పుస్తకమే రాశాడని తెలిపారు. కార్యక్రమంలో రాజీవ్ కల్చరల్ క్లబ్ అధ్యక్షుడు మురళి, సాహితీ మిత్రులు దేవరశెట్టి గంగయ్య, యడవల్లి రామలింగయ్య, సత్యనారాయణ, ప్రకాశం, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు

## - ఎపురాణ ,ఇతిహాసాలు మన సంస్కృతి సంప్రదాయాలకు దిక్సూచికలు. - భాగవత సప్తాహ భాగవతులకు ప్రభుత్వం కళాకారుల పెన్షన్ ఇవ్వాలి. - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

**పులివెందుల మేజర్‌న్యూస్ :** భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని ,భాగవత సప్తాహం లో పాల్గొంటున్న భాగవతులకు ప్రభుత్వం కళాకారుల పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం పులివెందుల మండలం ఎర్రబల్లె కొత్తపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని అన్నారు. ఈ నేపథ్యంలో ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగించే ప్రశాంతి నిలయాలు ఆధ్యాత్మిక క్షేత్రాలు అన్నారు. పురాణ ఇతిహాసాలైన రామాయణం ,మహాభారతం ,మహాభాగవతం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని ,నిత్య చైతన్య దిక్సూచికలని అన్నారు. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణము ద్వారా వాల్మీకి మహర్షి సమాజానికి చూపించాడు. ధర్మార్థ కామ మోక్షాలను మానవునికి బోధించే నీతి శాస్త్రమే మహాభారతం అన్నారు.సంస్కృతంలో వ్యాసమహర్షి ,తెలుగులో మహాకవి బమ్మెర పోతనామాత్యుడు రచించిన మహాభాగవతం మోక్షశాస్త్రమని తులసి రెడ్డి



అన్నారు.ఈ కార్యక్రమంలో భాగవతులు తేరా పుల్లారెడ్డి, యాగంటి బాలకృష్ణారెడ్డి , నాగ సుందర్ రెడ్డి, బాల గంగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చిన్న శివారెడ్డి ,పాపిరెడ్డి ,నారాయణరెడ్డి ,గంగిరెడ్డి ,బి నారాయణ రెడ్డి ,రంగనాథం ,రామ సుబ్బారెడ్డి,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు , ఐచర్ రమణ, ఇతర భాగవతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు తగవు

## - హిందువులకు క్షమాపణ చెప్పాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు తగవని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. టిటిడి పాలక మండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. భగవద్గీత, రామాయణం, మహాభారతం హైందవ సంప్రదాయాల్లో పవిత్రమైన గ్రంథాలని పేర్కొన్నారు. మానవ జీవన శైలి, సమస్యల నుంచి విముక్తి, ధర్మాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో భగవద్గీత బోధిస్తుందన్నారు. కోట్ల మంది హిందువులు తమ జీవన శైలిలో భగవద్గీత అంతర్భాగం అన్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో వివిధ దేశాధ్యక్షులకు భగవద్గీతను అందిజేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. భగవద్గీతపై అవహేళనంగా మాట్లాడడం సరికా దని, ఇది మంచిది కాదన్నారు. ఎం.ఎస్. రాజు తన వ్యాఖ్యలను వెనక్కి తీసు కోవాలని, హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

## - ఎన్ఎస్ఎస్ అధికారి డా.రవికుమార్




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి, ఎన్ఎస్ఎస్ 7 విభాగం అధికారి డా.రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి, చింతలమడుగుపల్లి గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యతలు, వివిధ అంశాలపై చైతన్యం కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పకృతిలోని ప్రతి ఒక్కటి మానవ జీవితానికి ఒక అంతర్భాగమని, వీటిని సంరక్షించినప్పుడే భావితరాలకు ఉపయోగకరం ఏర్పడుతుందన్నారు. అలాగే మహిళా సాధికారత తోనే దేశాభివృద్ధి సాధిస్తుందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు రత్నకుమారి, కోనప్ప, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చెన్నూరు మండలంలోని ఎంఆర్సీ కార్యాలయంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి వ్యాసరచన,వక్తృత్వం,క్విజ్ పోటీలను మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) గంగిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోటీలలో నిర్వహించారు. ఉదయం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చిన్నమాచుపల్లి జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఆర్. మనోజ్ఞ,జె.పల్లవి,సి.ప్రణవి విజేతలుగా ఎంపికయ్యారు. అనంతరం వక్తృత్వ పోటీలు నిర్వహించగా రామనపల్లి పాఠశాల విద్యార్థిని ఎం. శివకుసుమ,చెన్నూరు బాలికల పాఠశాల విద్యార్థిని జి. శివకావ్య,కొండపేట పాఠశాల విద్యార్థిని జి.నాగకవిత రెడ్డి విజేతలుగా నిలిచారు.తదుపరి క్విజ్ పోటీలు కొండపేట జెడ్‌పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు టీవీ. రమణయ్య,చిన్నమాచుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.చెన్నూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఆనంద్ ఇంగ్లీష్‌లో ఉన్న క్విజ్ ప్రశ్నలను




తెలుగులోకి అనువదించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. క్విజ్ పోటీల్లో మొదటి స్థానం సి.ప్రణవి చిన్నమాచుపల్లి, రెండవ స్థానం జె.పల్లవి చిన్నమాచుపల్లి,మూడవ స్థానం జి.మనోజ్ఞ చిన్నమాచుపల్లి విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగ అవకాశాలు

## - ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి 2 రామాంజనేయరెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి-2 రామాంజనేయరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఏ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాల పెంపునకు వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెట్టారని తెలిపారు. సాంకేతిక విద్యతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు ప్రయోగాత్మకంగా పరికరాలను ఉపయోగం గురించి వివరించారు. సమకాలీన అంశాల్లోనూ విద్యార్థులను ఉత్తములు గా తీర్చిదిద్దడం వృత్తి విద్య యొక్క ప్రత్యేకత అని అన్నారు. జిల్లా పరిషత్ బాలు ఉన్నత పాఠశాల 9, 10 తరగతి విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, వృత్తి విద్య సీనియర్ ఉపాధ్యాయులు తుపాకుల చంద్రఓబుల రెడ్డి, వృత్తి ఉపాధ్యాయులు జనార్ధన్, తేజస్ దీప్, యోహాన్ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి విద్యార్థు నులకు కీటకజనిత వ్యాధులు మరియు శుభ్రత ఆ పరిశుభ్రత అవగాహన కార్యక్రమం

## డాక్టర్ పి .శరత్ చంద్ర.. - సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరా యుడు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గం గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోగల మహేశ్వర్ రెడ్డి ప్రాథమికోన్నత పాఠశాల నందు డాక్టర్ పి .శరత్ చంద్ర మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పాఠశాల యందలి విద్యార్థి విద్యార్థు నులకు కీటకజనిత వ్యాధుల గురించి మరియు పరిసర పరిశుభ్రత చేతుల శుభ్రత గురించి విద్యార్థిని విద్యార్థులకువివరించడం జరిగినది తెలిపారు.వాతావరణ మార్పుల వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా డయేరియా టైఫాయిడ్ కామెర్లు లాంటి వ్యాధులు కలిగే అవకాశాలు ఉంటాయి కనుక మీరంతా పాఠశాల చుట్టుప్రక్కల మరియు మీ ఇంటి చుట్టూ పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవడం వల్ల ఈ దోమల అనేవి అభివృద్ధి చెందకుండా ఉంటాయని ఈ దోమలను ప్రారంభ దశలోనే అరికడితే అనగా ఈ నీటి నిలువలలో దోమలు గుడ్లు పెట్టి అవి లార్వా ప్యూప అడల్ట్ దోమగా అభివృద్ధి చెంది అవి మనల్ని కుడితే ఇలాంటి జ్వరాలు వచ్చే అవకాశాలు ఉంటాయి కనుక మన ఇంటి చుట్టూ ప్రక్కల మన పాఠశాల చుట్టుపక్కల నీటి నిలువలు లేకుండా చూసుకుంటే ఇలాంటి వ్యాధులనుండి మనము మన చుట్టుపక్క ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మరియు కాచి చల్లార్చిన నీటిని త్రాగడం వల్ల కూడా ఇలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని ఆహారానికి ముందు కాలకృత్యాలు తర్వాత చేతులు శుభ్రంగా కడుకోవాలని వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని రాత్రిపూట దోమతెరలు శరీరానికి నిండు దుస్తులు



కిటికీలకు తలుపులకు దోమల వలలు వేపాకు పొగ లాంటివి వేసుకోవడం వల్ల ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మనమంతా చాలా వరకు ఆరోగ్యంగా ఉంటామని అక్కడి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె వెంకటసుబ్బయ్య ఏఎన్ఎం ఎస్ కరీమున్ ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య సుజాత ఆశ రాములు ఉమాదేవి ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమం అనంతరం పిల్లల చేత మానవహారం చేయించడం జరిగినది.

# మా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మేమే స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నాం

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే విద్యార్థులు చాలా నష్టపోతాం

## వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపాలిటీ డిగ్రీ కాలేజీలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి మరియు విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజీ లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని




తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# భగవద్గీతపై టీడీపీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ నీచమైన మాటలు

## వెన్నపూస మధు రెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కోట్లాది మందికి ఆదర్శనీయమైన భగవద్గీతను విమర్శిస్తూ.. భగవద్గీత వల్ల ప్రజల బతుకులు మారలేదంటూ మడకశిర టీడీపీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు వెటకారం టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉంటూ భగవద్గీతపై ఇలా మాట్లాడమేంటి నారా చంద్రబాబు నాయుడు భగవద్గీతను అవమానించిన ఎం ఎస్ రాజు తక్షణమే హిందూ సంఘాలకు క్షమాపణ చెప్పాలి అదేవిధంగా టీటీడీ బోర్డు నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం..

# కీచక ఉపాధ్యాయుడు పై విచారణ పేరుతో కాలయాపన తగదు

## ఫోక్సో కేసు నమోదు చేయాలి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** –డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ బ్రహ్మంగారి మఠం కందిమల్లాయపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ పై విచారణ పేరుతో కాలయాపన తగదని తక్షణమే ఆయన పై పాక్స్ కింద కేసు నమోదు చేసి విధులు నుండి సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కడపలోని ఆర్ జె డి కార్యాలయం నందు ఆర్జేడీ శామ్యూల్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం నందు కందిమల్లాయపల్లె లో ఎంపీపీ స్కూల్ లోని రాధాకృష్ణ అనే కీచక టిచర్ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన అందరికీ తెలిసిందే. సంఘటన వెలుగుచూసి ఆరు రోజులు అవుతున్న కీచక ఉపాధ్యాయుడు రాధాకృష్ణ పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లో జాప్యం ఎందుకు అని ప్రశ్నించారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులే బిడ్డలు లాంటి విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. విచారణ పేరుతో కీచక ఉపాధ్యాయుడి పై చర్యలకు జాప్యం చేస్తున్నారని అన్నారు. దీనిని బట్టి చూస్తే అనేక అనుమానాలకు తావి స్తున్నట్లు ఉంది అన్నారు. తక్షణమే కీచక ఉపాధ్యాయుడు రాధాకృష్ణ పై పోక్సో కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని విధుల నుండి తప్పించి సస్పెండ్ చేయాలని అన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు పెద్దన్న పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ఎంపీ సీఎం రమేష్ మరియు బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులు మరియు పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. గురువారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తో కలిసి, సీఎం రమేష్ కుటుంబ సభ్యులు మరియు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి లు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పరమ శివుని దర్శించి విశేష పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా వేదపండితుల వేదాశీర్వచనాలు స్వీకరించడం వారికి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. తమకు సాదర స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలు అందజేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి, బీటెక్ రవి మరియు సీఎం రమేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ?ఈ సందర్భంగ రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖసమృద్ధి కలగాలని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే భగత్ సింగ్ స్టూడెంట్ ఫెస్ట్ కార్యక్రమం వాయిదా

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి.




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను ఉండడం వల్ల అనివార్యకారణాల కారణంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే భగత్ సింగ్ స్టూడెంట్ ఫెస్ట్ ఈనెల 30,31 జరిగే కార్యక్రమాన్ని వచ్చేనెల అనగా నవంబర్ 12,13 తేదీలలో కడప నగరంలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుందని గురువారం కడుప నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. కావున పాల్గొనే విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు గమనించగలరని విజ్ఞప్తి అదేవిధంగా అతి త్వరలోనే మీకు పూర్తి సమాచారం కూడా ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మోహన్, అఖిలేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక లక్ష దీపోత్సవ ఆహ్వానం

## శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో విశేష పూజలు

## ఆలయ నిర్వహకులు తుగుట్ల మధుసూదన్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కొలువై ఉన్న శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో ఈనెల 31 వ తారీకు శుక్రవారం కార్తీక మాసం పురస్కరించుకొని లక్ష దీపోత్సవ మహొూత్సవ పూజా కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు తుగుట్ల మధుసూదన్ రెడ్డి భక్తులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే శ్రీ చక్ర సహిత అమ్మవారి ఆల యంలో అమ్మవారి ఆశీస్సులతో లక్షద్వీపోత్సవ కార్యక్రమాలను వేద పండి తుల ఆధ్వర్యంలో అత్యంత శోభాయమానంగా నిర్వహించడం జరుగుతుం దని, పులివెందుల పట్టణ ప్రజలు లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందాలని పిలుపునిచ్చారు.

# పెను తుఫానును నియంత్రించగలం

## ప్రభుత్వం మరియు అధికారులు సహకరిస్తే నిరూపిస్తాం

## పర్యావరణ పరిరక్షణ సమితి కన్వీనర్ రమణారెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం మరియు అధికారులు సహకరిస్తే పెను తుఫాను నియంత్రించే వ్యవస్థను తెలియజేస్తామని పర్యావరణ పరిరక్షణ సమితి కన్వీనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం పులివెందులలో పాత్రికేయులతో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో రమణారెడ్డి తన అభిప్రాయాలను తెలియజేస్తూ కరువును జయించడానికి పూర్వకాలంలో యజ్ఞ యాగాదులు నిర్వహిస్తూ ప్రతిఫలాలు పొందే వారిని అయితే వారు నిర్వహించిన యజ్ఞాల ద్వారానే వర్షపాతం నమోదు రావడానికి యజ్ఞ యాగాదులే కారణమన్నది ఎక్కడ నిరూపితం కాలేదని అది ఒక మూఢనమ్మకంగానే కొనసాగుతోందని 2021లో ఐదుగురు ఐఏఎస్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో విశాఖపట్నం కేంద్రంగా తీరం దాటుతున్న తుఫానును 50 కిలోమీటర్లు వెనక్కి పంపించడం జరిగిందని అది నిజమని వాటిని ఏ సైంటిస్టు బహిర్గతం చేయడం లేదని అదేవిధంగా విజయవాడలో ఉన్నతాధికారుల మధ్య విశాఖపట్నం పెను తుఫాను గురించి చర్చ జరిగిందని, అక్టోబర్ మరియు నవంబర్ మాసాలలో వర్షాల కారణంగా ఉపయోగముండదని అప్పటికే రైతాంగానికి పంట చేతికి వస్తుందని, పెను తుఫాను నియంత్రించే పరిశోధనలు చేపట్టడం వల్ల ఎవరికి ఎటువంటి నష్టము వాటిల్లదని మరి దేని కారణంగా ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదో అర్థం కావట్లేదని, పెను తుఫాను నియంత్రించే వ్యవస్థ కలదని తెలిసినప్పటికీ అధికారులు ఆ రకమైన ప్రయత్నాలు ఎందుకు చేయడం లేదు తెలిపాలని, మా ఆధ్వర్యంలో మేఘమధనం మరియు అగ్నిహోత్రం ద్వారా ఏ విధంగా వర్షాలు కురిపిస్తున్నాము అదేవిధంగా తుఫాను విపత్తులను కూడా నియంత్రించగలమని ప్రభుత్వం సహాయ సహకారాలు అందించినప్పుడే అవి సాధ్యమవుతాయని తెలియజేశారు.

## ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి

### పార్టీ కార్యక్రమాల నిర్వహణపై చర్చలు, ప్రజా సమస్యలపై వినతులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీకార్యాలయం నందు ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాలలో భాగంగా ప్రజలు నుండి వినతులను మరియు పార్టీ కార్యక్రమాలపై చర్చలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వారు చెప్పిన సమస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కార మార్గాలను అధికారులతో చర్చించి పరిష్కరించారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమాలు కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని తెలియజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని కూటమి ప్రభుత్వం పైన ప్రజలకు పూర్తి విశ్వాసం పోయిందని రానున్న ది మన ప్రభుత్వమేనని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

### ఎమ్మెల్యే డా.దాసరి సుధ

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలో మెంథా తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతుల పొలాలను బద్వేల్ మండలం, గోపవరం మండలాలలో రైతులతో కలిసి గురువారం పరిశీలించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ పరిశీలించారు. గుండం రాజుపల్లి,కాలువ పల్లె గ్రామాల్లో పర్యటించి ఈ అకాల తుఫాన్ వల్ల నష్టపోయిన వరి, మినుము, ఇతర పంటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ వల్ల సుమారుగా ఈ రెండు మండలలో 600 ఎకరాలు నష్టపోవడం జరిగిందని తెలిపారు. కావున వ్యవసాయ అధికారులు వెంటనే గ్రామ గ్రామాన తిరిగి నష్టపోయిన ప్రతి పంటను వెంటనే ఎన్యూమరేట్ చేయాలని కోరడం జరిగింది. ఈ ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా ఎత్తేయడం జరిగిందని విమర్శించారు. దీని వలన సుమారు 60 లక్షలు మంది రైతుల పంటల బీమాకు దూరం కావడం జరిగిందని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో పూర్తిగా ప్రభుత్వమే రైతుల తరుపున ఉచితంగా బీమాను కట్టి ఉచిత పంటల బీమాను పారదర్శకంగా అమలు చేసి రైతులకు సీజన్ అయి పోయేలోపు డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి పంచాయితీలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అన్ని రకాలుగా విత్తనం నుండి అమ్ముకునే దాకా అండగా నిలిచింది అని తెలిపారు. ఈ ప్రభుత్వం పూర్తిగా



రైతులను విమర్శించి పూర్తిగా పెత్తందారులకు అనుకూలంగా పని చేస్తుంది అని తెలిపారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని లేకుంటే వై.యస్. ఆర్.సి.పార్టీ తరుపున రైతుల పక్షాన పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి. బోడపాడు రామసుబ్బా రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశ్వర రెడ్డి, మండల అధ్యక్షుడు రవి చంద్రరెడ్డి, ఉప సర్పంచ్ కుప్పల రమణ, నియోజక వర్గ యస్.సి సెల్ అధ్యకులు పుల్లయ్య, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు సునీల్,శివ స్థానిక రైతులు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం రసూల్‌పల్లి పంచాయతీలో వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి మద్దతుగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను సమర్థిస్తూ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ తమ సంతకం ద్వారా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామసభను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవల ప్రాధాన్యత, ప్రైవేటీకరణ వల్ల కలిగే సమస్యలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ %డ% జోనల్ పరిశీలకులు గూడా ప్రభాకర్ రెడ్డి, పరిశీలకులు వెంకటరెడ్డి, పంచాయతీ నాయకులు, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, గ్రామంలోని ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెసి కెనాల్ వాల్ పరిశీలించిన కేసీ కెనాల్ వైస్ చైర్మన్ గురువిరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మొంత తుఫాన్ వలన కురుస్తున్న భారీ వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువై కేసీ కెనాల్ 244.150. కిలోమీటర్ వద్ద. వక్కిలేరు ఆక్టువాలు దగ్గర రిటైనింగ్ వాల్ పరిశీలించిన కేసీ కెనాల్ చైర్మన్ గురువిరెడ్డి మరియు మైదుకూరు నియోజకవర్గం డిస్ట్రిబ్యూటీ చైర్మన్ లు కోనేటి హరినాథ్,రెడ్యం రవీంద్రారెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువై కేసీ కెనాల్ సైడ్ వాల్ దెబ్బతినిందని వీటికి ప్రత్యామ్నాయంగా కేసీ కెనాల్ రైతులకు ఇబ్బంది కలగకుండా ఇసుక భస్తాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు అప్రమత్తమై ఇసుక సంచులను దెబ్బతిన్న రిటర్నింగ్ వాళ్ల దగ్గర ఏర్పాటు చేశారు. అనంతరం వీరు రాజోలి జలాశయాన్ని పరిశీలించారు ప్రస్తుతం 65,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అందువలన కేసు కెనాల్ కు నీటిని తగ్గించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ఈఈ ప్రతాపరెడ్డి, డి ఈ చిన్నపుల్లయ్య, జేఈలు పవన్ కుమార్ రెడ్డి, జమాల్ వలి, గురునాథ్ రెడ్డి, దువ్వూరు మండల కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కోనేటి హరినాథ్, కాజీపేట డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రెడ్యం రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

### హెచ్‌ఎం షమీనా బాను



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తంగేడుపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం షమీనా బాను అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో తంగేడుపల్లిలో స్వచ్ఛత పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిత్వ జీవన వికాసాభివృద్ధికీ జరుగుతుందన్నారు. స్కూల్ ఆవరణలో పరిశుభ్రత చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, విజయలక్ష్మి, విధ్యార్థులు పాల్గొన్నారు.

## మెంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### కె.వి.కే శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మెంథా తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి శ్రీ సంతోష్ రైతులకు భరోసా కల్పించారు. గురువారం మైదుకూరు, పోరుమామిళ్ల, కాశీనాయన, బ్రహ్మంగారిమఠం మండల ఉద్యాన శాఖ అధికారులు లింగలదిన్నెపల్లె, చెంచయ్యగారి పల్లె, మల్లెపల్లె, రామచంద్రపురం, సావిశెట్టిపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాలలో దెబ్బతిన్న అరటి, ఉల్లి, జామ, మిరప, వంగా, చామంతి పంటలను పరిశీలించి పంటలో నష్ట తీవ్రతను అంచనా వేయడం జరిగింది. ముఖ్యంగా అరటి తుఫాన్ తీవ్రత వల్ల చెట్లు గెలతో పాటు ఒరిగిపోయి తీవ్ర నష్టాన్ని కలిగించిందని. చెంచయ్యగారి పల్లెలో జామపంట పూర్తిగా నీట మునిగిందని. ఉల్లి కూడా పూర్తిగా నీట మునిగి కుళ్ళిపోవడం జరిగిందని. మిరప, వంగ పంటలలో అధిక నీటి నిలువ వల్ల పూత పిందె పూర్తిగా రాలిపోవడం జరిగిందని. ఎండు తెగులు నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా మిటాలాక్సిల్ ప్లస్ మ్యాంగోజిల్ రెండు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి మొక్కల మొదలకు పోయాలని అరటి, జామ, ఉల్లి,, చామంతి పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉన్నందు వల్ల ఉద్యాన శాఖ అధికారులు, కెవికె శాస్త్రవేత్తలు సంయుక్తంగా నష్టపరియాలు గణన చేసి సంబంధిత శాఖలకు నివేదిక అందజేసి నష్టపోయిన రైతులకు ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె వనిపెంట అధిపతి డాక్టర్ ఈ. బాలకృష్ణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీ సతీష్, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త బిఎస్ కాంతి బి శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణ, ఉద్యాన శాఖ అధికారులు మరియు సంబంధిత విహెచ్సిఎల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## వరిపంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

### దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన అధికారులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అధిక వర్షాలకు వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని ఇడుపులపాయ, కుమ్మరాంపల్లి గ్రామాల్లో అధిక వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, మండల అధికారి రవిశంకర్ రెడ్డి, కడప పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.సుబ్రమణ్యం, డా.శ్రీవల్లి, డా.శిల్పకళ, డా.మానసలు కలిసి వరిపంట పాలు పోసుకునే దశలో ఉంటే అటువంటి మడులలో అధిక నీరును తొలగించాలని సూచించారు. గింజ రంగు మారకుండా మానిపండు తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 200 మి.లి. మందును ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. మొలకలు కనపడినట్లయితే ఐదు శాతం ఉప్పు ద్రావణం చల్లుకోవాలని, తెగుళ్ల నివారణకు ప్లాంటోమిషిన్, కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2 గ్రా. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే ఏడిఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు తగ్గుముఖం పడ్డాయని వరిపంటలో శాస్త్రవేత్తల సూచన మేరకు తగు సస్యరక్షణ చర్యలు పాటించాలని తద్వారా పంటను కాపాడుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న

నేటి దినపత్రిక సూర్యకు

విలేకరులు కావలెను.

కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం

సంప్రదించాల్సిన నెంబర్లు :

9985763242, 8885763242,

సూర్య
KADAPA కడప జిల్లా
31 - 10 - 2025 శుక్రవారం

# 50 సంవత్సరాలైనా సీసీ రోడ్లు వేయరా

## పాలకులకు ఆ గ్రామం పై అంత చిన్నచూపు ఎందుకో - సురాయి పల్లె వాసులకు భూములు చూపించరా - అధికారులకు సిపిఐ సూటి ప్రశ్న

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం మాడపూరు పంచాయతీలోని సూరాయపల్లి గ్రామం ఏర్పడి 50 సంవత్సరాలైనా, ఇప్పటికీ ఊరికి ప్రధాన దారికి, సీసీ రోడ్డు అధికారులు రాజకీయ నాయకులు వేయకపోవడం దుర్మార్గమని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ మండిపడ్డారు. గురువారం సురాయిపల్లి గ్రామస్తుల సమస్యలు ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ, అట్లూరు మండలం, మాడుపూరు పంచాయతీ , సూరాయపల్లి గ్రామం, గత 50 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న, ఇప్పటివరకు ప్రధాన రహదారికి సీసీ రోడ్డు వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ గ్రామంలో దాదాపుగా 70 బీసీ పేద కుటుంబాలు జీవిస్తున్నారని,మన్యం వారి పల్లె వద్ద నుండి సూరాయి పల్లెకు పోవుటకు ప్రధాన రహదారి కిలోమీటర్ పైన ఉంటుందని, ఈ దారి గత వైసిపి ప్రభుత్వంలో సిసి రోడ్డు సాంక్షన్ అయినప్పటికీ, స్థానిక నాయకులు అడ్డుకున్నారని గ్రామస్తులు చెప్తున్నారు అంతేకాకుండా ఈ గ్రామ ప్రజలకు 40 కుటుంబాలకు ఒకటిన్నర ఎకరా చొప్పున సాగుభూమి కేటాయిస్తూ వారికి పాస్ బుక్కులు మాత్రమే ఇచ్చారని, పట్టాలు ఇవ్వలేదని ఏదో మొక్కుబడిగా ఐదారు మందికి భూములు చూపించారు తప్ప, ఇప్పటివరకు మిగిలిన వారికి ఎవరికీ చూపించలేదని వారి భూమి ఎక్కడ ఉందో వారికే తెలియదు అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, పాలకులు స్పందించి ప్రధాన రహదారి అయిన,మన్యం వారి పల్లె వద్ద నుండి సూరాయపల్లె వరకు సిసి రోడ్లు వేయించి, వారి భూములు వారికి చూపించాలన్నారు, లేనిపక్షంలో గ్రామస్తులతో, భారత కమ్యూనిస్టు



పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ అట్లూరు మండల కార్యదర్శి శేషారెడ్డి నాయకులు సుబ్బారెడ్డి, శీను,వెంకటేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు

## డ్రైనేజీ కాలువలో తీసిన పూడికను శుభ్రం చేయండి

### దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని మేజర్ పంచాయతీ పరిధిలో పరిశుభ్రత సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ముస్లిం కోట వీధిలో ఉన్న సచివాలయం నంబర్ 3 పక్కన ఉన్న మురికికాలువలో పూడికను తీసి రోడ్డుపై వేసేయడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని, దీనితో స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వారం రోజులైనా ఆ పూడికను తొలగించకపోవడం వల్ల రహదారి పూర్తిగా దుర్భరంగా మారిందని ఆయన విమర్శించారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణం దృష్ట్యా మేజర్ పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## హిజ్రాలకు కౌన్సెలింగ్ ఇచ్చిన సీఐ డి శ్రీనివాసులు



**పోరుమామిల్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిల్ల సర్కిల్ పరిధిలో నివసిస్తున్న హిజ్రాలకు గురువారం పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనివాసులు వార్నింగ్ ఇచ్చారు. పాదచారులను, వాహన దారులను ఆపి డబ్బులు డిమాండ్ చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం చట్టపరంగా నేరం అన్నారు. బిక్షాటన చేయకుండా తగిన పని చేసుకుని గౌరవంగా బతకాలని, అంతేకానీ ప్రజలని ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. కొత్త వ్యక్తులకు మీ ఇళ్లలో ఆశ్రయం కల్పించడం , అసాంఘిక కార్యక్రమంలో పాల్గొనడం నేరం అని, అలాగే క్రమశిక్షణతో గౌరవంగా బ్రతకాలని హిజ్రాలకు సిఐ సూచించారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం కడప నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్ వద్ద అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ గురువారం సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, కొనియాడారు. నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతారన్నారు. ప్రజలు కూడా లోతుగా అలోచించి పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు.ఏ.ఆర్ అదనపు ఎస్.పి బిఓరమణయ్య మాట్లాడుతూ పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు. శాంతిభద్రతల సంరక్షణకై విధి నిర్వహణ చేస్తూ ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల యొక్క త్యాగాలు , వారి సేవలు ప్రజలకు తెలియజేసే విధంగా పోలీసులు బ్యాండ్ షో రూపంలో



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, ఆర్.ఐలు నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నె మండలంలో స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన డి. ఆర్. డి. ఏ.ప్రాజెక్ట్ డైరెక్టర్



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని స్మార్ట్ కిచెన్ ను గురువారం డి. ఆర్. డి. ఏ.ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్. రాజ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి అక్కడ పని చేస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి, కిచెన్ నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. స్మార్ట్ కిచెన్ కార్యక్రమం యం.యస్. ద్వారా నిర్వహించ బడుతుం దని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ భాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సి.ఈ.ఓ విజయకుమార్, ఏ.పి.డి, మండల ఏపీఎం, సీసీలు, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

# వ్యక్తి కనబడటం లేదు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం, గుడ్డివీరయ్య సత్రం గ్రామానికి చెందిన శ్రీరాముల వెంకటయ్య,( 28) తండ్రి నాగయ్య, అను అతను తనకు, తన భార్యకు ఉన్న మనస్పర్ధల కారణంగా ఇంటిలో చెప్పకుండా వెళ్ళి నందున అతని చెల్లెలు ఇచ్చిన పిర్యాదు మేరకు మైదుకూరు పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది. కావున అతని యొక్క ఆచూకీ తెలిసిన యడల క్రింద తెలిపిన ఫోన్ నెంబర్స్ కు మైదుకూరు ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్‌బీ 9121100618, మైదుకూరు సబ్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్‌బీ 9121100619లకు సమాచారం ఇవ్వవలసినదిగా కోరారు.

## హృదయపేట ఎస్సీ కాలనీలో ఉన్నవారు కలుషిత నీరు త్రాగవలసిందేనా?

### సీఈఓ చెప్పిన మీరు వినరా? కలెక్టర్ గారికి విన్నవిస్తాం లెండి?



**కలసపాడు మేజర్‌న్యూస్ :** గత వారం రోజులుగా పైపులైన్ లీకేజీ కావడంతో గ్రామంలో కలుషితమైన నీరు రావడంతో నీటి కాలుష్యం వలన ఏ రోగాలు వస్తాయోనని ప్రజలు భయాందోళనలో ఉన్నారు . ముంతా తుఫాన్ లో భాగంగా కలసపాడు మండలానికి వచ్చిన జిల్లా అధికారి సీఈవో మరియు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాము. వెంటనే ఆమె స్పందించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి పైపులైన్ లీకేజ్ ఎక్కడున్నా 24 గంటల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయిన కూడా స్పందన లేదు. ఈ విషయంపై డిప్యూటీ ఎంపీడీవో స్పందించి గ్రామంలోకి వచ్చి పరిశీలించి సర్పంచ్ తో పంచాయతీ సెక్రెటరీ తో మాట్లాడి తగిన నివేదికలు పంపిస్తామన్నారు. అయితే ఇంతవరకు పట్టించుకోలేదు. ఆ పైపు లీకేజీ జిల్లా ఉన్నతాధికారులైన కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు అనుకుంటున్నారు. ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యల పైన ముఖ్యంగా స్మశానానికి ఇరువైపులా కంపచెట్లు తొలగింపు, మరియు స్మశానము చుట్టూ జెసిపి తో శుభ్రం చేయాలని, అందులో ఏపుగా పెరిగిన చెట్లను తొలగించుటకు అధికారులు ఏపీ ఎనర్జీస్ కు అనుమతులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వము జీవో నెంబర్ 36ను ఉపసంహరించుకోవాలి

### ఏపీ ఎస్టియు సంఘ నాయకులు




**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పాస్ కావాలని సూచిస్తూ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 36ను వెనక్కి తీసుకోవాలని రాష్ట్రో పాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ అధ్య క్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాషా సంగమేశ్వర్ రెడ్డి కోరారు. గత నెల సెప్టెం బర్ ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 2010 కంటే ముందు ఉపా ధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన వారికి రెం డు సంవత్సరాల్లో టెట్ అర్హత పరీక్ష పాస్ అవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ జీవో నెంబర్ 36 ద్వారా రాష్ట్రంలోనే సుమారు లక్ష పదివేల మంది ఉపాధ్యాయులకు ఆందోళన కలిగించే రీతిలో ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ జీవోపై ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు 20 సం వత్సరాలు 25 సంవత్సరాలు 30 సంవత్సరాలు బోధన అనుభవం ముందు టెట్ అర్హత ఏ మాత్రం ఏ పాటిది అని ఆవేదనతో ఇప్పుడు ఒకవైపు పాఠాలు చెబుతూ మరొకవైపు టెట్ పరీక్షకు సన్నద్ధం కావాలంటే ఉపాధ్యాయుడికి ఒక మానసిక ఆందోళనని దీనివల్ల విద్యార్థులు కూడా నష్టం జరుగుతుందని సుప్రీంకోర్టు తీర్పుపై ఎస్టియు తదితర సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ వేసి రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ లోని 23వ సెక్షన్ సవరణకు పార్లమెంటులో ప్రయత్నం చేయాలని కోరారు అయితే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల వ్యతిరేకతను గమనించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తున్నట్లు ప్రకటించారు అయితే ముందుగా మీరు విడుదల చేసిన జీవో నెంబర్ 36 ను రద్దు చేసి ఆ తర్వాత రివ్యూ పిటిషన్ వేసి పార్లమెంటులో ఆర్టిఏ యాక్ట్ లోని 23వ సెక్షన్ సవరణకు చిత్తశుద్ధిగా ప్రయత్నం చేయాలని తద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయు ల మన్ననలు పొందాలని కడప జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అభిప్రాయపడ్డారు.

## సాయినాధునికి విశేష పూజలు

### ఆలయ ప్రాంగణం దీపాలంకరణ
### ఆలయ అభివృద్ధికి సహకరించండి
### ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు మొట్టమొదటగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీకమాసం రెండవ గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో మొ క్కులు చెల్లించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉబ,యందాంలచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి వంచావ్మృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు అందుకుంటున్నారని, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు

**ఆలయ అభివృద్ధికి సహకరించండి**

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేకులకుంట ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రజల్లో హర్షం




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకుల కుంట ఎస్సీ కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు, కేబుల్ వైర్లు ఏర్పాటు చేయ డం జరిగింది.ఎన్నో ఏళ్లుగా పాత స్తంభాలు, పాడైపోయిన తీగల కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల మాజీ ఎంపీపీ మాలెపాటి సుబ్బారావు, మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యలపై తక్షణ స్పందన చూపిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, విద్యుత్ శాఖ అధికారులు వేగంగా చర్యలు తీసుకొని కాలనీలో కొత్త స్తంభాలు, వైర్లు అమర్చారు. ఈ నేప థ్యంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమస్య కు పరిష్కారం లభించిందని, ఎమ్మెల్యే , టిడిపి నాయకత్వానికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు.రేకులకుంట ప్రజల సమస్యను పరిష్కరించడంలో స్థానిక నాయకత్వం చూపిన చురుకుదనం ఇప్పుడు ప్రాంతంలో ప్రశంసనీయంగా మారింది. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు మధు, రాజరత్నం, దాసు, సభాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కాపాడుకునేందుకే కూటమి పై వైకాపా విమర్శలు

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మో హన్ రెడ్డి బురదజల్లే ప్రయ త్నాలను మానుకోవాలని బిజ ెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి హితవు పలికారు. నగరం లోని ఎన్జీవో కాలనీలో ఉన్న బిజెపి జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారంటూ వైఎ స్సార్ కాం గ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నానాటికి బలహీనపడుతుందని ఆ పార్టీలో ఉండే నాయకులను,కార్యకర్తలను తమ చేతి నుంచి చేజారి పోనివ్వకుండా ఇలాంటి బూటకపు ప్రచారాలకు తెర తీస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి సర్కా ర్ సూ పర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. దీనిని వైకాపా నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇతోధికంగా నిధులను అందజేస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రంలో ఒక రోడ్డు కూడా వేయలేదన్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ఆరో గ్యాలను పాడు చేశారని దుయ్యబట్టారు. దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్.డి.ఏ పాలన తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు కూటమి సర్కార్ చేస్తున్న అభివృద్ధి పనులకు తమ వంతుగా సహక రించాలని సూచిం చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు - మండల స్థాయి పరీక్ష తేదీ మార్పు

కడప టౌన్, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయి పరీక్షలకు సంబంధించి ముఖ్య నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు, మండల స్థాయి పరీక్షలను నవంబర్ 1వ తేదీకి బదులుగా నవంబర్ 4వ తేదీ (మంగళ వారం)ఉదయం 10:00 గంటలకు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది.

**విద్యార్థులు,ఉపాధ్యాయులకు ముఖ్య సూచనలు:**

పాఠశాల స్థాయిలో ఉత్తీర్ణులైన అన్ని విద్యార్థులు తమ ఉపాధ్యాయులను తప్పనిసరిగా వెంటబెట్టుకొని మండల స్థాయి పరీక్షకు హాజరు కావాలి. మం డల బాధ్యులు – ఆయా మండలాల్లో పరీక్ష నిర్వహణ స్థలాన్ని (వేదిక) స్పష్టం గా ప్రకటించి, సంబంధిత పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు వెంటనే తెలియజేయాలి. జిల్లా నుండి దాదాపు 350 టీములు ఈ దశలో పాల్గొనను న్నాయి. మండల స్థాయి విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్‌తో పాటు మెమెం టోలు / పుస్తకాలు బహూకరించే అవకాశం ఉంది. దీనికి స్థానిక దాతల సహకారం కోసం ప్రతి ప్రాంత కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని మండల బాధ్యులు, పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సహకరించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ కోరుతోంది.

## వినీతి రహిత సమాజానికి కృషి చేయాలి : డి.ఈ.ఈశ్వరయ్య



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది చట్టానికి లోబడి వ్యవహరించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ డి.ఈ. ఈశ్వరయ్య సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా చెన్నూరు మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు అధ్యక్షతన గురువారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి.ఈ.ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి అధికారి,ఉద్యోగి నిష్పాక్షికంగా విధులు నిర్వర్తించి అవినీతి చర్యలకు దూరంగా ఉండాలని పారదర్శక విధానంలో ప్రజలకు సేవలందించడం ద్వారా నిజమైన ప్రజాసేవ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అనంతరం ఎఫ్ అర్ఓ మురళీ కృష్ణ మాట్లాడుతూ చట్టపరమైన అవగాహనతో అవినీతి రహిత వాతావరణం ఏర్పరచడం ప్రతి ఒక్కరి బాధ్యతని విజిలెన్స్ అనేది నిజాయితీ గల ఉద్యోగులకు ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి ఉద్యోగి పారదర్శకత, నైతిక విలువలను పాటిస్తూ విధులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది చట్టపాలన ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు. అవినీతి కేసులపై ఫిర్యాదు చేయదలచిన వారు 1064 నంబర్ కు సంప్రదించవచ్చుని విజిలెన్స్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజి లెన్స్ సీఐ నాయకుల నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ,ఏఎస్ఐ శంకర్ నాయక్,మండల కన్వీనర్ విజయభాస్కర్ రెడ్డి,ఏఓ కరీముల్లా,వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దృష్టికి రైతాంగ సమస్యలు

### వ్యవసాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి మేకల వీర భాస్కర్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తుఫాను కారణంగా కురిసిన అధిక వర్షాలతో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటల పరిస్థితిని తీసుకెళ్లినట్లు వైఎస్ఆర్సిపి వ్యవసాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి మేకల వీర భాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైయస్ జగన్ ని కలిసిన మేకల ఆ మేరకు ఒక నివేదికను సమర్పించినట్లు పేర్కొన్నారు. వరీ, మినుము, కంది తదితర పంటలను సాగుచేసిన రైతులు ఆర్థికంగా చితికిపోయారని మేకల జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాలకులపై ఒత్తిడి పెంచడం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పడుతున్న అగసాట్లపై నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తుందని మేకల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉల్లి, టమోటా పంటలను సాగుచేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రూ.12 తో ఉల్లిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా కర్షకులను దగా చేసిందన్నారు.మొత్తంగా వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయి చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దుర్భర పరిస్థితులు కనిపించడం కూటమి ప్రభుత్వం పనితీరుకు అద్దం పడుతోందని ఆయన విమర్శించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

## మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఆదేశాల మేరకు గురువారం ఖాజీపేట మండలం కూనవారిపల్లెలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసీపీ జిల్లా సెక్రటరీ పీవీ రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి, వైఎస్సార్ సీపీరాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హాజరై కోటి సంతకాల సేకరణలో పాల్గొని ప్రజలతో సంతకాలు చేయించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ 17 మెడికల్ కళాశాలలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వ పాలనలో వాటిని నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. మెడికల్ సీట్లు వద్దన్న ఏకైక ప్రభుత్వం ఇదే నని దుయ్యబట్టారు. రూ.లక్షల కోట్లు విలువ చేసే మెడికల్ కాలేజీలను కూటమి పెద్దలు అతి తక్కువ ధరకు తమ అస్మదీయులకు సింగిల్ టెండర్లోనే కట్టబెట్టడం అన్యాయమని గర్జించారు. వైద్య విద్యను వ్యాపారంచేయొద్దని, ఇది కేవలం సంతకం కాదు.. కోటి గుండెల నిరసన అంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, కొండారెడ్డి, ఓబులేసు నాయుడు, త్రిపురవరం వినోద్ కుమార్ రెడ్డి, కూనవారిపల్లె సర్పంచ్ భూమనసుబ్బారెడ్డి, మండల వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన ప్రతిసారి ఆదుకుంటామని చెప్పి రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. గురువారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పరిపాలనలో ఇప్పటికే మూడు దఫాలుగా అకాల వర్షాలు, అధిక వర్షపాతం లేదా తక్కువ వర్షపాతం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పి చివరకు మోసం చేయడమే సిఎం చంద్రబాబు నైజం అన్నారు. గతంలో నష్టపోయిన గంటలకు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి అధికారులు నివేదిక ఇచ్చిన ఇంతవరకు రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోలేదని విమర్శించారు. గడిచిన వారం రోజులుగా మొంథా తుఫాను వచ్చి రైతులను ముంచి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్తు సమయంలో వచ్చిన తుఫానును ఎలా నివారించాలో ప్రజలు రైతులు పంటలు నష్టపోకుండా ఏ విధమైన చర్యలు చేపట్టాలో ఆలోచన చేయకుండా కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యారని సీఎం చంద్రబాబు తనయుడు లోకేష్‌లపై ఆయన విరుచుకపడ్డారు. మంతా తుఫాను ప్రభావం వల్ల రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా పంటలు నష్టపోయి లక్షల మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల పంటలతో పాటు ఉద్యానవన పంటలు కూడా దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ముంత తుఫాను ప్రభావంతో కౌలు రైతుల పరిస్థితి మరింత దుర్భరంగా ఏర్పడిందన్నారు కౌలు కోసం ముందుగా డబ్బులు చెల్లించి పంటలు సాగు చేస్తే అధిక వర్షపాతంతో పంటలు నష్టపోయి ఎవరికి చెప్పుకోవాలో దిక్కు తెలియని పరిస్థితుల్లో కౌలు రైతులు ఉన్నారని అన్నారు. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోతే కౌలు రైతుల పరిస్థితి చంద్రబాబు ప్రభుత్వంలో అప్పులతో ఆత్మాభిమానంతో ఆత్మహత్యల కన్నా వేరే మార్గం లేదన్నారు. అక్టోబర్ మొదటి వారంలో ఇవ్వవలసిన సెనగ విత్తనాలు ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులకు 100% సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలను సరఫరా చేయాలని వైసిపి డిమాండ్ చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి నిబంధనల మేరకు కాకుండా ఉదారంగా ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మూడు రోజులకే నష్టాన్ని నమోదు చేసి 30 రోజులలోనే పరిహారం అందించే వారమని తెలిపారు కానీ కూటమి ప్రభుత్వ పాలనలో గతంలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతులకు ఇంతవరకు పరిహారం అందించలేదని విమర్శించారు. ఇంతవరకు పంటల నమోదు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టలేదన్నారు. గత జగన్ ప్రభుత్వ పాలనలో పంటల బీమా పథకాన్ని తీసుకువస్తే కూటమి ప్రభుత్వం అది రద్దు చేయడం దురదృష్టకరమన్నారు. దీనివల్ల రైతులకు పెద్ద ఎత్తున పరిహారాన్ని నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఈ క్రాప్ చేయకపోతే ఏ విధంగా పంటల నష్టాన్ని అంచనా వేసి వారికి ఎలాంటి సహాయం చేస్తావని ప్రశ్నించారు. అన్ని రకాలుగా రైతులకు ప్రయోజనం చేకూర్చే రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తే నేడు కూటమి ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతులకు గిట్టుబాటు ద్వారా లేదనడానికి పండించిన పంటలను రోడ్లపై పడవేయడమే నిదర్శనం అన్నారు. ఇంతటి విపత్తు పరిస్థితులలో కూడా ప్రచార ఆర్భాటాలే తప్ప రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు. రాష్ట్రంలో కేవలం ప్రచారం తప్ప పాలన లేదని విమర్శించారు. కర్నూలు జిల్లాలో ఇటీవల పది రోజులలో సుమారు పదివేల మంది రైతులు పట్టణాలకు వలసలు పోవడం విచారకరమన్నారు. తక్షణమే మొంతా తుఫాన్ ను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆర్థిక సహాయం అందించి తిరిగి రైతులు కోలుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# చెన్నమరాజు పల్లిలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

## మండల వైసీపీ కన్వీనర్ రమణారెడ్డి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాద్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణ వ్యతిరేకిస్తూ, ప్రభుత్వ విధానాన్ని తప్పుపడుతూ పాత సంగటి పల్లి పంచాయతీలోని చెన్నమరాజు పల్లి లో కోటి సంతకాల సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో వెల్లటూరు ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, పాత సంగటి పల్లి సర్పంచ్ భర్త మనోహర్ రెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ నాగేంద్ర రెడ్డి మాజీ జెడ్పిటిసి పసల భాస్కర్ నాగేశ్వర్ రెడ్డి గంగనపల్లి నాగమల్లారెడ్డి మండల కన్వీనర్ రమణారెడ్డి మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# చెత్త రహిత నగరంగా ఉండాలంటే ప్రజల సహకారం అవసరం

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరం లో ప్రజలు భాగస్వామ్యం ఉంటేనే చెత్తరహిత నగరంగా తయారు చేసేందుకు అవకాశం ఉంటుందని నగరపాలక సంస్థ వైద్యాధికారి సౌదాగిరి రమేష్ పేర్కొన్నారు. గురువారం నగర పర్యటనలో భాగంగా 49 వ డివిజన్ లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎంత పని చేసినప్పటికీ ప్రజలు శుభ్రం చేసిన ప్రాంతంలో వెంటనే చెత్త వేస్తున్నారని అంతేకాకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల పారిశుద్ధ్య కార్మికులకు తొలగించేందుకు ఇబ్బందికరంగా తయారైందని ఆయన తెలిపారు. ప్రజలు అవగాహన కలిగి చెత్త ను నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వేసినట్లయితే పారిశుధ్య కార్మికులు సకాలంలో ఆ చెత్తను సేకరించి తరలించేందుకు అవకాశం ఉందన్నారు. 49 వ డివిజన్ లో శానిటరీ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లు సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్




# అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా జంగా శ్వేతారెడ్డి నియామకం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** అఖిల భారత రెడ్డి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా జంగా శ్వేతా రెడ్డి నియ మితులయ్యారు. ఈ విషయాన్ని శ్వేతా రెడ్డి మీడియాకు వెల్లడించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ "నాపై నమ్మ కంతో ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్‌రెడ్డికి, రాష్ట్ర మహిళా అధ్యక్షురా లు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపు కుంటున్నా అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రెడ్డి మహిళల అభి వృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తానని, రెడ్డి జాతి ఐక్యత, సశక్తత కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. రెడ్డి మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ముందుకు రావడానికి అఖిల భారత రెడ్డి సంఘం వేదికగా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ అవకాశం నాకు కల్పించిన రాష్ట్ర నాయకత్వానికీ, రెడ్డి సంఘంలోని సోదర సోదరీమణులకీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని జంగా శ్వేతా రెడ్డి తెలిపారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దు

## మైదుకూరు పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని మైదుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి అన్నారు. గురువారం మైదుకూరు పట్టణంలోని మేధా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, యువతకు యాంటీ డ్రగ్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గంజాయిని విద్యార్థులకు అలవాటు చేసే తీరు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అయన అవగాహన కల్పించారు. ప్రజలను విద్యార్థులే ముందుండి చైతన్య పర్చాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మనస్సు మన ఆధీనంలో ఉండదన్నారు. అలాంటి వారికి కౌన్సెలింగ్ ఇస్తామని, గంజాయిని అమ్మేవారిపై మాత్రమే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చదవే లక్ష్యంగా పెట్టుకోవాలని సిఐ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు నుంచి సంతకాల సేకరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపి నేతలు, కార్యకర్తలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని పలు గ్రామాలతో పాటు పట్టణంలోనీ పలు వీధుల్లో ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య విద్య, వైద్యాన్ని అందించేందుకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటు చేశారని, వీటిని ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గం అని వైఎస్ఆర్సీపి నేతలు పేర్కొన్నారు. వీటికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సీనియర్ నేత రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ప్రచార కమిటీ రాష్ట్రనేత నిసార్ బాషా, షేక్షావలి, హబిబుల్లా, భారతి, రాజ్ కుమార్, గణేష్, చిలకల ప్రసాద్, బండల షకూర్, సుబ్బారెడ్డి, మోహన్ పవర్, కమతం రాజా తదితరులు పాల్గొన్నారు.

# లింగాల మండల వైసిపి నాయకులు కోటి సంతకాల సేకరణ



**లింగాల మేజర్‌న్యూస్:** స్థానిక లింగాల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సహకారంతో లింగాల గ్రామంలో గురువారం చేపట్టిన కోటి సంతకాల సేకరణ లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, మరియు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, విద్యానంద రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, హా విశ్వరూపారెడ్డి, గంగాధర్ రెడ్డి,మరియు మండల నాయకులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి కోటి సంతకాల సేకరణలో భాగంగా మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా లింగాల మండలం లింగాల గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ నిర్వహించామని ఆయన అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని వైఎస్ఆర్సిపి వ్యతిరేకిస్తూ 'కోటి సంతకాల సేకరణ' ఉద్యమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు. రైతు విభాగ అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై వైఎస్సార్‌సీపీ ప్రజల మద్దతు కూడగట్టేందుకు ఈ ఉద్యమాన్ని చేపట్టింది. అని ఆయన అన్నారు. అలాగే పేద ప్రజలకు మెరుగైన వైద్య విద్య, అందుబాటులో లేకుండా చేయడమే ఈ ప్రైవేటీకరణ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ఆరోపిస్తోంది.వైద్య విద్య పేదలకు దూరం కావడాన్ని అడ్డుకోవడమే ఈ కోటి సంతకాల సేకరణ ముఖ్య ఉద్దేశ్యం.ఈ ఉద్యమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల స్థాయి క్విజ్ పోటీలలో నరహరిపురం విద్యార్థినికి ప్రథమ స్థానం



**చాపాడు, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ దినోత్సవానికి సంబంధించి మండల స్థాయి పోటీలు గురువారం చాపాడు మండల విద్యాశాఖ అధికారులైన రవి శంకర్, వంశీకృష్ణ ఆధ్వర్యంలో చాపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు పాఠశాల స్థాయిలో ఎన్నిక కాబడిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలకు మండలంలోని తొమ్మి ది ఉన్నత పాఠశాలల నుండి 27 మంది విద్యార్థుని/ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు, మరియు క్విజ్ పోటీలునిర్వహించడం జరిగింది. విజేతలుగా ప్రథమ స్థానంలో నరహరిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని యల్. జ్ఞాన అక్షిత సాయి, ద్వితీయ స్థానంలో లక్ష్మీపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని జి.సింధు, తృతీయ స్థానం చాపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని కె. స్వాతిలు నిలిచారు.

# భారతీయ ప్రజా సేవ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రాయపాటి మాబు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారతీయ ప్రజా సేవ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రాయపాటి మాబును నియమించినట్టు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన భారతీయ ప్రజా సేవా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రమణారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. సమాజంలో నెలకొన్న సమస్యల పట్ల ప్రజల సౌకర్యార్థం ఎప్పటి కప్పుడు పరిష్కారం కొరకు కృషి చేస్తానని వివరించారు. అధికారులను, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని, పార్టీ అభివృద్ధికి నాయకుల సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు సాగుతానని, నిరంతరం ప్రజల సమస్యల పట్ల, స్పందిస్తూ ముందుకు సాగుతానని తెలియజేశారు.

# తుఫాను బాధితులకు అండగా ప్రభుత్వం

## నెల్లూరు జిల్లాలో పరామర్శ, సాయం పంపిణీ ఎమ్మెల్సీ



**పులివెందుల రురల్, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన నెల్లూరు జిల్లా ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి ఫరుక్ , కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణా రెడ్డి గార్లతో కలిసి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కావలి పట్టణం, 1వ వార్డు, మద్దూరుపాడులోని టిడ్కో గృహాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. బాధితులకు ధైర్యం... ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. పునరావాస కేంద్రాల్లోని నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు, 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు.ప్రతి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.3000 చొప్పున అందజేశారు. తుఫాను వల్ల జరిగిన పంట నష్టం మరియు ఆస్తి నష్టాలను వెంటనే అంచనా వేసి, వారికి తగిన పరిహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సహాయక చర్యలను వేగవంతం చేశామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాగునీరు, విద్యుత్ సరఫరాలను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పర్యవేక్షణ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మంత్రులు, సీనియర్ అధికారులను ప్రభావిత జిల్లాలకు పంపారని తెలిపారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం, వైద్య సదుపాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలు సేకరణకు విశేష స్పందన



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమానికి జగన్మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం రోజు రోజుకు విశేష స్పందన లభించి ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేయడం జరుగుతుందని వైసిపి సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం సింహాద్రి పురం మండలం, అంకాలమ్మ గూడూరు గ్రామం లో వైయస్ఆర్సీపీ సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ లో బాగంగా కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైసిపి నాయకులు ప్రతి గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మెడికల్ కాలేజీ లు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యార్యక్రమంలహిమకుంట్ల కిషోర్ రెడ్డి, లోమడ రిషి రెడ్డి, అంకాలమ్మ గూడూరు వైసిపి నాయకులు, అశోక్ రెడ్డి, సోమిరెడ్డి,. విశ్వనాథ్ రెడ్డి, మహేశ్వర రెడీ, నరసా రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీవివాస్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అమరేశ్వర్ రెడ్డి, చిన్ని రెడ్డి, రాయుడు,గంగా రాజు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలోని స్మార్ట్ కిచెన్ ను గురువారం డి. ఆర్. డి. ఏ.ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్. రాజ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి అక్కడ పని చేస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి, కిచెన్ నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. స్మార్ట్ కిచెన్ కార్యక్రమం యం.యస్. ద్వారా నిర్వహించబడుతుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ భాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సి.ఈ.ఓ విజయకుమార్, ఏ.పి.డి, మండల ఏపీఎం, సీసీలు, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ప్రభావంతో ఇప్పటికీ మురికినీటిలో సుందరయ్య కాలనీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**
మొంథా తుఫాను ప్రభావంతో గడిచిన నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీలో ఇప్పటికి నీటిలోనే కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి అధిక వర్షపాతంతో కాలనీ చుట్టూ నీరు నిలువ ఉండడమే కాకుండా ఆ నీరు ఇళ్లల్లోకి చేరడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి ఆ నీటిలో విషపు పురుగులు తిరుగుతుండడంతో పిల్లలు పెద్దలు భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఒకపక్క చెబుతున్న ప్రొద్దుటూరు పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న సుందరయ్య కాలనీలో ఉన్న పరిస్థితులను చూసేందుకు ఏ ఒక్క అధికారి తొంగి చూడలేదంటే అధికారుల అలసత్వం అర్థమవుతుంది ఇప్పటికైనా కాలనీలోని నీటిని తొలగించి భవిష్యత్తులో కాలువల నిర్మాణం చేపట్టి నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చేయాలని బాధితులు అధికారులను మొరపెట్టుకుంటున్నారు.

**అయ్యా సారూ. . . మురికి నీటి నుండి మమ్ములను కాపాడండి - మొరపెట్టుకుంటున్న బాధితులు**

గత వారం రోజులుగా కూర్చున్న వర్షాల వల్ల మా కాలనీలోకి వర్షపు నీరు చేరి ఇళ్లలోకి ప్రవేశించాయని తక్షణమే ఆ నీటిని తొలగించి మమ్మలను విష సర్పాల నుండి రక్షించాలని స్థానిక నాయకులు వనం చిన్న గంగాధర్ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ వాసులు అధికారులను మొరపెట్టుకున్నారు. మురికినీరు నిల్వ ఉండడంతో అనేక రకాలైన విష ప్రభావం చూపే జంతువుల వల్ల తమకు ప్రమాదం ఏర్పడుతుందని వాపోయారు నీటిలో తిరగడం వల్ల కాళ్లకు పుండ్లు గా ఏర్పడి రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. తమను ఓటర్లుగానే చూస్తారు తప్ప తమకు ఎలాంటి మౌలిక వసతులు నాయకులు కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటిని తొలగించి కాలువలు నిర్మించి సమస్యకు పరిష్కారం చూపేలా కృషి చేయాలని అధికారులను మొరపెట్టుకున్నారు.

## బి.ఎడ్ పరీక్షలను తనిఖీ చేసిన సీ.ఈ.



**పెండ్లిమర్రి,వై.వి.యూ, మేజర్‌న్యూస్:** యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలను విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు తనిఖీ చేశారు. కడపలోని ఎస్వీ డిగ్రీ కళాశాల, శ్రీ హరి డిగ్రీ కళాశాల, విజయలక్ష్మి బిఈడి కళాశాల లో జరుగుతున్న పరీక్షలను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆచారి కృష్ణారావు మాట్లాడుతూ రెండు జిల్లాల్లో జరుగుతున్న పరీక్షలకు సెంటర్ అబ్జర్వర్లతోపాటు, ప్రతిరోజు స్క్వాడ్ బృందాలను పంపుతున్నామని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అయ్యా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు.

## తబిత జన్మదినోత్సవం సందర్భంగా వృద్ధులకు అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** దైవ సేవకులు వర్రా వినోద్ కుమార్, సువార్త ల కుమార్తె వర్రా తబిత జన్మదినోత్సవం సందర్భంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు,ఇతర శుభకార్యాల రోజు నిరాశ్రయులు, వృద్ధులు, అనాధలకు ప్రేమ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచి సేవాభావం అలవాటు చేయాలని సూచించారు. ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహం నిర్వాహకులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వర్రా తబిత మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.అన్నిదానాలలోకెల్లా అన్నదానం గొప్పదని తెలిపారు.తబిత మాట్లాడుతూ పెద్దల మధ్య జన్మదినోత్సవం జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైమన్, చంద్ర, విజయ్, జ్యోతి,కెజియ,బిల్లు, బ్యూలామీ, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

## నేహా స్కాన్ సెంటర్ సీజ్ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్డు లోని సియన్ఆర్ నర్సింగ్ హోమ్ లోని నేహా స్కాన్ సెంటర్‌ను మంగళ వారం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత, డెమో భారతి సీజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిర్యా దుదారుడు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఆర్ యంపి క్లినిక్‌నకు స్కానింగ్ మిషన్ తీసుకెళ్లి నట్లు విచారణలో వెళ్ళడైనా కారణంగా చట్టరీ త్యా స్కాన్ మిషన్ బయటికి తీసుకెళ్ళ కూడదనె నిబంధన కారణంగా స్కానింగ్ మిషన్ సీజ్ చేసి జిల్లా కార్యాలయంనకు తీసుకెళు _న్నామని, ఎవ్వరైనా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం స్కానింగ్ మిషన్ ను రిజిస్టర్డ్ సెంటర్ లో ఉపయోగించాలని అలాగే లింగ నిర్ధారణ చెస్తే చట్ట రీత్యా కఠిన శిక్షలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, మరియకుమారి, కన్సల్టెంట్ పాలేశ్వర రావ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేట్ పరం కాకుండా సంతకాలతో అడ్డుకుంటాం

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేముల మండలం లో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం**

**వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి**

**వేముల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లు ప్రైవేట్ పరం కాకుండా సంతకాలతో అడ్డుకుంటాం అని,ఇది సంతకం కాదు.... కోటి గుండెల నిరసన అంటూ గర్జిస్తున్న వేముల మండలం అనేలా వేముల మండలం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వేముల మండలం లో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఉంది అని వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం ను గురువారం సాయంకాలం వేముల మండలం లోని గొందిపల్లి,సిద్ధంరెడ్డిపల్లి,ఎద్దుల యోని, రంగోరిపల్లి గ్రామాలలో వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి ఆధ్వర్యం లో కార్యక్రమం ను చేపట్టారు.రాష్ట్రం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలలో భాగం గా ఇంటింటికి తిరుగుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలను సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో వేముల మండలం లో కోటి సంతకాల కార్యక్రమం ను చేపట్టాం అని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉన్నతి కోసం మన వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే



సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు.అందులో భాగం గా సంతకాల సేకరణ చేపట్టాం అని వారు అన్నారు,ముందుగా ఆయా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం ను చేపట్టారు.అంతకు ముందు వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి లను గ్రామాల ప్రజలు వైఎస్ఆర్సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చందా మల్ రెడ్డి, ఎంపీటీసీ వనిపెంట రామచంద్ర రెడ్డి,సర్పంచ్ లు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, రామలక్షుమ్మ,ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి,ఆర్ గంగిరెడ్డి,రాఘవ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,జయ చంద్ర రెడ్డి,దేవేంద్ర రెడ్డి,మహేంద్ర రెడ్డి,ఆంజనేయ రెడ్డి,చంద్ర ఓబుల్ రెడ్డి,కృష్ణారెడ్డి,వర్ర రవీంద్ర రెడ్డి,నిరంజన్ రెడ్డి,యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్ నారాయణ స్వామి,చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి,వెంకట రమి రెడ్డి, విశ్వం రెడ్డి,శేఖర్, ప్రేమ్,హేమద్రిరెడ్డి, మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చౌకధరల దుకాణాల్లో కందిపప్పు కరువాయే

**చంద్రన్న కానుకలు ఎక్కడ - పండగ పూట కూడా పస్తులే అంటున్నా కార్డుదారులు**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు లేక నాలుగు నెలలు మాత్రమే కందిపప్పు అందించారని, తరువాత కందిపప్పు చౌక దుకాణంలో అందడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం చౌక దుకాణాల్లో నిత్యావసర సరుకులు పేదలకందిస్తామని కూటమి ప్రభుత్వం మాటలకే పరిమిత మైంది. చౌక దుకాణాల్లో నిత్యావసర సరుకులు అందించకుండా,కనీసం దసరా, దీపావళి, పండుగకైనా కంది పప్పు, నిత్యావసర సరుకులు రేషన్ కార్డుదారులకు కందిపప్పుతో పాటు పామాయిల్, గోధుమపిండి, రాగులు, జొన్నలు, పంపిణీ చేయాలని ఆలోచన క్షేత్రస్థాయిలో కార్యాచరణకు నోచు కోవడం లేదు.గత ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో రేషన్ షాపులలో పండుగ సందర్భంగా చంద్రన్న కిట్టు ఉచితంగా పంపిణి చేస్తాము అని ప్రచారం నిర్వహించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినారేషన్ షాపులలో సరుకులు ఇవ్వడం లేదు. రేషన్ దుకాణాల దగ్గరకెళ్లే సరికి ఆశతో ఎదురు చూస్తున్న పేదలకు నోట్లో వెలక్కాయపడింది. చౌక దుకాణాల్లో చక్కెర కూడా అరకిలో మాత్రమే పంపిణీ చేస్తే పండుగలకు ఏమాత్రం సరిపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వచ్చే నెల నుండి ప్రభుత్వం పేదలకు నిత్యావసర సరుకులు చౌక దుకాణాలోనే అందించాలని ప్రజలు కోరుతున్నారు. సంక్రాంతి పండుగకు, క్రిస్మస్ పండుగలకు చంద్రన్న కానుకలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



## లక్ష్యా 50వేల రూపాయలతో ఆవాసం ప్లస్ పక్కా గృహాలు మంజూరు

**కాశినాయన, మేజర్‌న్యూస్:** మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం 1,50,000 రూపాయలతో ఆవాస్ ప్లస్ పథకం కింద గృహాలు నిర్మించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ,డాక్టర్ .మైథిలి తెలిపారు. ఉన్నతాధికారు ల ఆదేశాల ప్రకారం మెంతా తుఫాన్ హెవీ రైన్ కారణంగా గ్రామాలలో ప్రజలు మరియు ప్రభుత్వ సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని అన్నారు.

